Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699

# రాజధాని వార్తలు

RAJADHANI VARTALU

ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu@gmail.com
94406 62699

అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue) : 142 పేజీలు (Pages) : 8 వెల : రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

మంగళవారం, 6 - 1 - 2026

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com RNI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం : 2015

## మోదీని కలిసిన యోగి.. ఎజెండా ఏమిటంటే



**న్యూఢిల్లీ:** ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని ఆయన నివాసంలో సోమవారం నాడు కలుసుకు న్నారు. ఉత్తరప్రదేశ్ మంత్రివర్గ విస్తరణ, 2027లో జరుగనున్న యూపీ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన అంశా లపై ఈ సమా వేశంలో ఇరువురు చర్చించారు.

**రాష్ట్ర అభివృద్ధి ప్రణాళికపై**

ఉత్తరప్రదేశ్ అభివృద్ధి ప్రణాళికలు, రాబోయే ఎన్నికల్లో అనుసరిం చాల్సిన రాజకీయ వ్యూహాలపై కూడా ఉభయ నేతలు చర్చించి నట్టు తెలుస్తోంది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాను కూడా యోగి ఆదిత్యనాథ్ కలుసుకుంటారు. ఉత్తరప్రదేశ్‌లో మంత్రివర్గ విస్తరణ జరుగునుందనే ఊహాగానాలు బలంగా వినిపిస్తున్న నేపథ్యంలో యోగి ఆదిత్యనాథ్ ఢిల్లీలో పర్యటించడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఉత్తరప్రదేశ్ బీజేపీ నూతన అధ్యక్షుడిగా పంకజ్ చౌదరిని ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దీంతో రాష్ట్ర మంత్రిమండలి విస్తరణ, సంస్థాగత మార్పులు అనేవి ప్రస్తుతం పార్టీ ఎజెండాలో ఉన్నాయి. జనవరి 14-15లో మకర సంక్రాతి పర్వదినం పూర్తి కాగానే మంత్రివర్గ విస్తరణ జరిగే అవకాశాలున్నాయి. దీంతో పాటు కమిషన్లు, బోర్డులు, కౌన్సిల్స్‌కు కూడా రాజకీయ నియామకాల ప్రక్రియ త్వరలో చేపడతారు.


**బీజేపీలో ఆసక్తికర మార్పులు**

ఇటీవల కాలంలో బీజేపీలో పలు ఆసక్తికర మార్పులు చోటు చేసు కున్నాయి. బీజేపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నితిన్ నబిన్‌ను ఇటీవల ఎన్నుకోవడం అందరికీ ఆశ్చర్యం కలిగిం చింది. ఉత్తరప్రదేశ్‌లో బీజేపీ అధ్యక్షుడిగా పంకజ్ చౌదరిని ఎన్నుకున్నారు. ఆ పదవికి పంకజ్ చౌదరి ఒక్కరే నామినేషన్ వేశారు. దీనికితోడు పలువురు బీజేపీ బ్రాహ్మణ ఎమ్మెల్యేలు లక్నోలో కొద్దిరోజుల క్రితం పీఎన్ పాథక్ నివాసంలో సమావేశం కావడం ఆసక్తికరమైంది. కమ్యూనిటీ ఫీస్ట్ (సహభోజ్) కోసం 40 మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఈ సమావేశంలో పాల్గొ న్నారు.

**త్వరలో క్యాబినెట్ విస్తరణ**

కాగా, గత డిసెంబర్ 30న యోగి ఆదిత్యనాథ్ లక్నో నివాసంలో బీజేపీ కోర్ కమిటీ సమావేశమైంది. మంత్రివర్గంలో ఎవరిని తీసుకోవాలనే దానిపై సమావేశంలో చర్చ జరిగింది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పంకజ్ చౌదరి ఈ సమావేశంలో పాల్గొన్నారు. అనం తరం ఆయన ఢిల్లీలోని పార్టీ అగ్రనాయకత్వంతో మాట్లాడారు. యూపీ ప్రభుత్వంలో ప్రస్తుతం ముఖ్యమంత్రితో కలిపి 54 మంది మంత్రులున్నారు. గరిష్టంగా 60 మందిని మంత్రి వర్గంలో తీసుకోవచ్చు. 2027 అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇదే చివరి మంత్రివర్గ విస్తరణ కావచ్చని చెబుతున్నారు.

## తెలుగు రాష్ట్రాల మధ్య విద్వేషాలు వద్దు... సమైక్యత అవసరం



**గుంటూరు జిల్లా, (రాజధాని వార్తలు):** తెలుగు రాష్ట్రాల మధ్య విద్వే షాలు ఉండకూడదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. ప్రపంచంలో తెలుగు జాతి నెంబర్ వన్‌గా ఉండాలని వ్యాఖ్యానించారు. దీనికి తాను కట్టుబడి ఉన్నానని పేర్కొన్నారు. తెలుగు జాతి నెంబర్ వన్‌గా ఉండా లంటే... మనలో ఐకమత్యంగా ఉండాలని చెప్పుకొచ్చారు. తెలుగు ప్రజలకు రెండు రాష్ట్రాలున్నా... తెలుగే మాతృభాష అని తెలిపారు. రెండు రాష్ట్రాలు కలిసి ఉంటే ఎన్నో సమస్యలకు పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. ఎన్టీఆర్ సీఎం అయ్యాకే... సాగర్ జలాలను ఉపయోగించుకునేలా ఎస్ఎల్బీసీ, ఎస్ఆర్బీసీ ప్రాజెక్టులు తెచ్చారని ప్రస్తావించారు. సోమవారం గుంటూరు జిల్లాలో జరిగిన తెలుగు మహాసభలో పాల్గొని ప్రసంగించారు సీఎం చంద్రబాబు. కల్వకుర్తి లిఫ్ట్, ఏఎమ్మార్ ఎత్తిపోతల, నెట్టెం పాడు వంటి ప్రాజెక్టులను తాను పూర్తి చేశానని స్పష్టం చేశారు. కృష్ణా డెల్టా మోడరైజేషన్ పేరుతో నీటిని పొదుపు చేసి...ఆ నీటిని తెలంగాణకు కేటాయించి బీమా లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేశామని వెల్లడించారు. గోదావరి నదిపై గుత్ప, అలీసాగర్, దేవాదుల ఎత్తిపోతల వంటి పథకాలను చేపట్టామని వివరించారు. ఆంధ్ర ప్రాంతంలో చాగల్‌నాడు, పుష్కర, తాటిపూడి వంటి లిఫ్ట్ ప్రాజెక్టులు తీసుకువచ్చామని తెలిపారు. పట్టిసీమ ప్రాజెక్టుతో కృష్ణా డెల్టాకు నీరిచ్చామని అన్నారు. విభజన తర్వాత కేంద్ర ప్రభుత్వం పోలవరానికి ప్రత్యేక నిధులిచ్చిందని వివరించారు, ప్రత్యేక చట్టం రూపొందించిందని స్పష్టం చేశారు సీఎం చంద్రబాబు. గతేడాది సుమారు కృష్ణా, గోదావరి నదుల నుంచి 6,282 టీఎంసీల నీరు సముద్రంలోకి వెళ్లాయని ఆవేదన వ్యక్తం చేశారు. గోదావరి నీళ్లు పుష్కలంగా ఉన్నాయని అన్నారు. గోదా వరి నీళ్లను తెలంగాణ వాడుకున్నా తాను ఏనాడు అడ్డు చెప్ప లేదని స్పష్టం చేశారు. విభజన తర్వాత కాళేశ్వరం ప్రాజెక్టు కట్టినా అభ్యంతరం చెప్పలేదని అన్నారు. ప్రతి ఏడాది గోదావరి నుంచి సముద్రంలోకి మూడువేల టీఎంసీల నీళ్లు వృథాగా పోతున్నా యని చెప్పుకొచ్చారు. కృష్ణా-గోదావరి నదులు అనుసంధానం జరుగుతుందని వెల్లడించారు. ఏపీలోని నదులన్నింటినీ అనుసం ధానించాలని సూచించారు. తెలుగు రాష్ట్రాల మధ్య విద్వేషాలు ఉండకూడదని అన్నారు. ఇది రాజకీయ వేదిక కాదు కాబట్టి... అన్ని మాట్లాడటం లేదని అన్నారు..ఐక్యత గురించే తాను మాట్లాడతానని చెప్పుకొచ్చారు. నీటి విషయంలోనైనా, సహకారం విషయంలోనైనా తెలుగువారంతా కలిసి ఉండాలని సూచించారు సీఎం చంద్రబాబు. కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టినప్పుడు తాను అడ్డుపడ లేదని అన్నారు. తెలుగు రాష్ట్రాల మధ్య విద్వేషాలు కాదు.. సమై క్యత అవసరమని చెప్పుకొచ్చారు. నీటి విషయంతో పాటు ఇతర అంశాల్లో తెలుగువారు కలిసే ఉండాలని సూచించారు. గంగా-కావేరి కలవాలని.. దేశంలో నీటి సమస్య పూర్తిగా తీరాలని.. అదే తన కోరిక అని చెప్పుకొచ్చారు. గోదావరి-పెన్నా నదుల అనుసంధానం కావాలని అన్నారు. గోదావరి నీటిని తెలంగాణ వాడుకుంటే ఎప్పుడూ అడ్డుచెప్పలేదని వ్యాఖ్యానించారు. కృష్ణా డెల్టా అభివృద్ధి పేరుతో నీటిని తెలంగాణకు అందించామని వివరించారు. ఉమ్మడి రాష్ట్రంలో తన హయాంలో.. తెలంగాణలో ఎన్నో సాగునీటి ప్రాజెక్టులు చేపట్టామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## మారిషస్ అధ్యక్షుడితో సీఎం చంద్రబాబు మర్యాద పూర్వక భేటీ





**గుంటూరు జిల్లా, (రాజధాని వార్తలు):** మారిషస్ అధ్యక్షుడు ధరమ్ బీర్ గోకుల్‌తో సీఎం చంద్రబాబు మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. 3వ ప్రపంచ తెలుగు మహాసభలకు హాజరైన ముఖ్య మంత్రి...ఆ కార్యక్రమం అనంతరం మారిషస్ అధ్యక్షుడితో భేటీ అయ్యారు. సీఎం చంద్రబాబు, మారిషస్ అధ్యక్షుడు వివిధ అంశా లపై చర్చించుకున్నారు. ఏపీలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను సీఎం చంద్రబాబు మారిషస్ అధ్యక్షుడు ధరమ్ బీర్ గోకుల్‌కు వివరించారు.

ఈ సందర్భంగా మారిషస్‌లో నివసిస్తున్న తెలుగు వారి యోగక్షేమాలను ముఖ్యమంత్రి చంద్రబాబు అడిగి తెలుసుకు న్నారు. గతంలో మారిషస్‌లో సీఎం చంద్రబాబు పర్యటించిన రోజులను ఆ దేశ అధ్యక్షుడు ధరమ్ బీర్ గోకుల్ గుర్తు చేసుకు న్నారు. 3వ ప్రపంచ తెలుగు మహా సభలకు హాజరయ్యేందుకు మారిషస్ అధ్యక్షుడు ఏపీలో పర్యటిస్తున్నారు.

## గవర్నర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మంత్రి లోకేశ్

**అమరావతి, (రాజధాని వార్తలు):** ఆంధ్రప్రదేశ్ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మంచి ఆరోగ్యంతో మరింత కాలం జీవించాలన్నారు. దేశానికి మరికొన్ని ఏళ్ల పాటు సేవ చేయా లన్నారు. గవర్నర్ జస్టిస్ నజీర్ మరింత కాలం ప్రజా సేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. రాజ్యాంగంపై లోతైన అవగాహన, జ్యూడిషియరీలో విశేష అనుభవం ఆయనకు ఉందన్నారు. గవ ర్నర్ గారి స్థిరమైన నాయకత్వంలో రాష్ట్రంలో సాధికారతతోపాటు ప్రజాస్వామిక సంస్థలు బలోపేతం అవుతాయని మంత్రి నారా లోకేశ్ విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎక్స్ ఖాతా వేదికగా గవర్నర్‌కు లోకేశ్ జన్మదినం శుభాకాంక్షలు తెలియజేశారు.



## అంబేద్కర్ కోనసీమ జిల్లాలో గ్యాస్ లీక్.. ఎగసిపడుతున్న మంటలు




**అంబేద్కర్ కోనసీమ జిల్లా, (రాజధాని వార్తలు):** మలికిపురం మం డలం ఇరుసుమండలో ఓఎన్జీసీ పైపులైన్ నుంచి గ్యాస్ లీకై భారీగా మంటలు ఎగసిపడుతున్నాయి. గ్యాస్ గాలిలోకి ఎగజిమ్మ డంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. అది చూసి గ్రామస్థులు ప్రాణ భయంతో పరుగులు తీశారు. అధికారులకు సమాచారం ఇవ్వడంతో మండల తహశీల్దార్ సంఘటనా స్థలానికి చేరుకు న్నారు. గ్యాస్ లీక్ అవుతున్న ప్రదేశాన్ని పరిశీలించి వెంటనే ఓఎన్జీసీ అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఓఎన్జీసీ టెక్నికల్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలు ఆర్పే పని మొదలు పెట్టారు. మలికిపురం మండలంలో గ్యాస్ లీకేజ్ విషయంపై మంత్రి సుభాష్ ఆరా తీశారు. జిల్లా కలెక్టర్, కంపెనీ ప్రతినిధులతో మాట్లా డారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వెంటనే మంటలను అదుపు చేయాలని ఆదేశించారు. గత ఏడాది ఆగస్టులోనూ ఇదే గ్రామంలో ఓఎన్జీసీ గ్యాస్ పైప్ లీక్ అయ్యింది. ఇక్కడ తరుచూ గ్యాస్ లీక్ అవుతున్న సంఘటనలు జరుగుతుండడంతో గ్రామస్థులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పటికైనా దీనివల్ల తీవ్ర ప్రమాదం జరగొ చ్చని, తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. లీకేజీలు కాకుండా చర్యలు తీసుకోవాలని.. లేదంటే గ్రామ ప్రజల ప్రాణాలకు ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ గ్యాస్ లీక్ ఘటనపై మంత్రి అచ్చెన్నాయుడు స్పందించారు. జిల్లా కలెక్టర్, ఎస్పీలతో ఫోన్‌లో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామస్థులను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని జిల్లా కలెక్టర్‌కి ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం ఓఎన్జీసీ సిబ్బంది ఫైర్ ఇంజన్లతో మంటలు కంట్రోల్ చేస్తున్నారు.

## పాస్ పుస్తకాలపై జగన్ ఫొటో వేశారు.. హోంమంత్రి ఫైర్



**అనకాపల్లి జిల్లా, (రాజధాని వార్తలు):** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారని ధ్వజమెత్తారు. గతంలో రైతులు రెవెన్యూ సమస్యలతో ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగేవారని ప్రస్తావించారు. తమ ప్రభు త్వంలో ప్రజల సమస్యలు తీర్చడానికి రెవెన్యూ శాఖ కృషి చేస్తోందని తెలిపారు. 100 మంది ప్రజలు అర్జీలు ఇస్తే, అం దులో 80 మందివి భూ సమస్యలే ఉన్నాయని చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వంలో పాస్ పుస్తకాలపై జగన్ మోహన్ రెడ్డి ఫొటో వేసుకున్నారని దుయ్యబట్టారు హోంమంత్రి అనిత. సోమవారం నక్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రులు అనగాని సత్య ప్రసాద్, కొల్లు రవీంద్ర, హోం మంత్రి అనిత, అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్ హాజరయ్యారు. అలాగే ప్రజాప్రతినిధులు, అధికా రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లా డారు హోంమంత్రి అనిత. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చంద్రబాబు ప్రజలకు రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలు ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఇచ్చిన మాట ఇచ్చినట్లుగా రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలు ఇస్తున్నామని స్పష్టం చేశారు. ఈ పాస్ పుస్తకంపై క్యూఆర్ కోడ్ ఉంటుందని తెలిపారు. ఈ క్యూఆర్ కోడ్ ద్వారా ఎలాంటి మోసాలు చేయడానికి అవకాశం ఉండదని స్పష్టం చేశారు. పారిశ్రామికంగా పాయకరావు పేట నియోజక వర్గం అభివృద్ధి చెందుతోందని వెల్లడించారు హోం మంత్రి అనిత. స్టీల్ ప్లాంట్, బల్క్ డ్రగ్, బొమ్మల పరిశ్రమ లాంటి ఎన్నో పరిశ్ర మలు వస్తున్నాయని వివరించారు. ఈ సంవత్సరాన్ని రెవెన్యూ ప్రక్షాళన సంవత్సరంగా చూడాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యా నించారు. అడ్డరోడ్డు జంక్షన్ రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేసినం దుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలి పారు. పాయకరావుపేట నియోజకవర్గంలో పదోతరగతి చదువు తున్న విద్యార్థులకు సీఎస్ఆర్ నిధులతో 2,600 సైకిళ్లు ఇస్తున్నా మని తెలిపారు. పిల్లలు ఎవరు పదోతరగతితో చదువులు ఆపకూ డదని అన్నారు. ఉన్నతంగా చదువుకొని మహోన్నత స్థాయికి వెళ్లాలని సూచించారు. విద్యార్థులు, గంజాయి డ్రగ్స్ జోలికి పోకుండా మంచిగా చదువుకొని పాయకరావుపేట నియోజక వర్గానికి మంచి పేరు తీసుకు రావాలని హోంమంత్రి అనిత దిశానిర్దేశం చేశారు.

# రిపబ్లిక్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు






**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు నగరంలోని మున్సిపల్ కార్పొరేషన్ హై స్కూల్ క్రాంతి నగర్ దర్గా మిట్టనందు మహిళ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా నెల్లూరు రూరల్ మండలం విద్యాశాఖ అధికారి సి. హెచ్.హరిబాబు మాట్లాడుతూ నేటి సమాజంలో మహి ళలు ఉపాధ్యాయ రంగంలోనే కాకుండా అన్ని రంగాల్లో కూడా ముందు వరుసలో ఉన్నారంటే దానికి కారణం ఆనాడు ఎన్నో అవాంతరాలను, అవమానాలను సైతం ఎదుర్కొని సావిత్రిబాయి పూలే చేసిన కృషి ఫలితం అని తెలియజేయడం జరిగింది మరియు నెల్లూరు అర్బన్ ఎంఈఓ బి తిరుపాల్ మాట్లాడుతూ నేటి మహిళా ఉపాధ్యాయులు సావిత్రిబాయి పూలే ఆదర్శాలను అందిపుచ్చుకొని భవిష్యత్తులో విద్యార్థులు చరిత్రను సృష్టించే స్థాయికి ఎదగాలంటే ఇటువంటి ఆదర్శమూర్తుల సంఘ సంస్కర్తల జీవిత చరిత్రను విద్యార్థిని విద్యార్థులకు బోధించాలని తెలియజేయడం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి రిపబ్లిక్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు షేక్ ఖాజా రహంతుల్లా మరియు కోల కిరణ్ కుమార్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే దినోత్సవం సందర్భంగా విద్యా బోధనలో అత్యున్నత స్థాయిలో విద్యార్థులకు, సమాజానికి సేవలందించినటువంటి ఉపాధ్యాయులను సన్మానించుకోవడం అదృష్టంగా భావిస్తున్నామని తెలియజేస్తూ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా సావిత్రిబాయి పూలే జన్మదినోత్సవాన్ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించి రాష్ట్ర వ్యాప్తంగా మండల జిల్లా ఉత్తమ మహిళా ఉపాధ్యాయ అవార్డులను ప్రకటించి సన్మానించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్వ శిక్ష అభియాన్ సీ.ఎం.ఓ జి.రమణయ్య నెల్లూరు అర్బన్ మరియు రూరల్ మండల విద్యాశాఖ అధికారి -2 సయ్యద్ అబ్దుల్ హమీద్, రాచపూడి మురళీధర్ జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఉమెన్స్ సెక్రటరీ డాక్టర్ ఎం దేవిక, మహిళా ఉపాధ్యాయ సంఘం వ్యవస్థాపకులు సరస్వతి పద్మజ, రిపబ్లిక్ టీచర్స్ అసోసియేషన్ మహిళా కార్యదర్శి యం మలి సన్మాన గ్రహీతలు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు అనుభవం...లోకేష్ ఆలోచనలు నంబర్ వన్‌గా ఏ.పీ

## - ఆంధ్రప్రదేశ్ కార్మిక శాఖమంత్రి వాసంశెట్టి సుభాష్



**అమరావతి, (రాజధాని వార్తలు):** పెట్టుబడుల ఆకర్షణలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంనెంబర్ వన్‌గా నిలపడంలో ఒకరేమో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అయితే మరొకరు మ్యాన్ ఆఫ్ యాక్షన్. వారే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడైతే మరొకరు ఆయన తనయుడు, యువ మంత్రి నారా లోకేష్. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దార్శనికతకు, మంత్రి నారా లోకేశ్ నిబద్ధతకు నిదర్శనంగా.. పెట్టుబడుల ఆకర్షణలో దేశంలోనే ఏపీ నెంబర్ వన్ స్థానంలో నిలిచింది. అనుభవం, విజన్ కలిసినప్పుడు అభివృద్ధి ఎలా ఉంటుందో ఆంధ్రప్రదేశ్ మరోసారి నిరూపించింది. రాజకీయ ఉద్దండుడు, సీఎం చంద్రబాబు నాయుడు తన సుదీర్ఘ అనుభంతో యువమంత్రి నారా లోకేష్ ఆలోచనలకనుగుణంగా సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని అతి తక్కువ కాలంలోనే దేశ పారిశ్రామిక పటంలో అగ్రస్థానంలో నిలిపారు. పారిశ్రామికవేత్తల్లో భరోసా నియిపి 'ఇన్వెస్ట్‌మెంట్ డెస్టినేషన్ ఆఫ్ ఇండియా'గా తీర్చిదిద్దారు. సంక్షేమం అంటే కేవలం పథకాల పంపిణీ కాదు, సంపద సృష్టి అని నిరూపిస్తున్నారు. ప్రుతి గడపకు ఫలాలు చేర్చాలన్న దృక్పథంతో.. నవ్యాంధ్ర ప్రదేశ్‌ను నిర్మిస్తున్నారు. పారిశ్రామికాభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ సరికొత్త చరిత్ర సృష్టించింది. పెట్టుబడులను ఆకర్షించడంలో అగ్రరాష్ట్రాలను వెనక్కి నెట్టి దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది.. బ్యాంక్ ఆఫ్ బరోడా తాజాగా విడుదల చేసిన నివేదిక, ఫోర్బ్స్ ఇండియా వెల్లడించిన గణాంకాలు ఇదే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. చంద్రబాబు, లోకేష్‌లు తీసుకొచ్చిన స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, సింగిల్ విండో సిస్టమ్ వంటి సంస్కరణల ద్వారా పెట్టుబడిదారుల్లో పెరిగిన నమ్మకమే రాష్ట్రాన్ని టాప్ ప్లేస్‌కు చేర్చడంలో కీలకంగా నిలిచిందని చెప్పాలి. కేవలం 18 నెలల్లో ఏపీకి రూ.25 లక్షల కోట్ల పెట్టుబడులు, 26 లక్షల ఉద్యోగ అవకాశాలను కల్పించడమనేది తండ్రితనయుల తపన వల్లే సాధ్యమవుతున్నది. ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడులకు గమ్యస్థానంగా మార్చడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ కృషి, వ్యూహాత్మక పనితీరు అద్వితీయం. 2026 ఆర్థిక సంవత్సరం మొదటి మూడు త్రైమాసికాల డేటాను పరిశీలిస్తే.. దేశం మొత్తానికి వస్తున్న పెట్టుబడులలో సింహభాగం ఆంధ్రప్రదేశ్ ఖాతాలోకే చేరుతోంది. తాజా గణాంకాల ప్రకారం, దేశవ్యాప్తంగా ప్రతిపాదిత పెట్టుబడులలో ఆంధ్రప్రదేశ్ వాటా ఏకంగా 25.3 శాతంగా నమోదైంది. అంటే, భారతదేశంలోకి పెట్టుబడి రూపంలో వస్తున్న ప్రతి నాలుగు రూపాయలలో ఒక రూపాయికి పైగా ఒక్క ఏపీకే వస్తోంది. ఇది సామాన్యమైన విషయం కాదు. ఒకప్పుడు గుజరాత్, మహారాష్ట్ర, తమిళనాడు వంటి రాష్ట్రాలు ఈ జాబితాలో ఆధిపత్యం చెలాయించేవి. కానీ నేడు పరిస్థితి మారింది. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ వాటా 25.3 శాతం ఉండగా, ఒడిశా 13.1శాతం, మహారాష్ట్ర 12.8శాతం, తెలంగాణ 9.5శాతం, గుజరాత్ 7.1శాతం పెట్టుబడులను ఆకర్షించాయి. రెండో స్థానంలో ఉన్న ఒడిశా (13.1%), మూడో స్థానంలో ఉన్న పారిశ్రామిక దిగ్గజం మహారాష్ట్ర (12.8%) కంటే ఏపీ దాదాపు రెట్టింపు వాటాను కలిగి ఉండటం గమనార్హం. ఇక పొరుగున ఉన్న తెలంగాణ (9.5%), ప్రధాని సొంత రాష్ట్రం గుజరాత్ (7.1%) ఏపీ దరిదాపుల్లో కూడా లేకపోవడం ఏపీ సాధించిన ప్రగతికి నిదర్శనం. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే ఈ మార్పు స్పష్టంగా కనిపిస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబుకున్న విజనరీ ఇమేజ్, పెట్టుబడిదారుల్లో ఆయన పట్ల ఉన్న నమ్మకం ప్రధాన ఆకర్షణగా నిలుస్తోంది. గతంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నినాదంతో ఏపీని ముందుకు తీసుకెళ్లిన చంద్రబాబు, ఇప్పుడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ మంత్రంతో పారిశ్రామికవేత్తలను ఆకర్షిస్తున్నారు. మరోవైపు, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ చొరవ కూడా ఈ విజయానికి కీలక కారణం. దావోస్ వేదికగా జరిగిన ఒప్పందాలు కావచ్చు, అమెరికా పర్యటనల్లో దిగ్గజ కంపెనీలతో జరిపిన చర్చలు కావచ్చు.. లోకేశ్ దూకుడు పెట్టుబడుల వరదకు ద్వారాలు తెరిచింది. పెట్టుబడిదారులకు కావాల్సిన మౌలిక సదుపాయాలు, అనుమతుల్లో జాప్యం లేకపోవడం, ప్రభుత్వాధినేతలే స్వయంగా చొరవ తీసుకుని సమస్యలను పరిష్కరించడం వంటి అంశాలు కార్పొరేట్ వర్గాల్లో భరోసాను నింపాయి. పెట్టుబడిదారులు గుజరాత్, మహారాష్ట్రలను కాదని ఏపీ వైపు మొగ్గు చూపడానికి కొన్ని బలమైన కారణాలు ఉన్నాయి. ఏపీకి సుదీర్ఘ తీరప్రాంతం ఉంది. ఎగుమతులు, దిగుమతులకు అనువైన ఓడరేవులు ఏపీ సొంతం. ఇది లాజిస్టిక్స్ పరంగా కంపెనీలకు పెద్ద ఊరట. ఏపీ ఇప్పుడు గ్రీన్ ఎనర్జీ హబ్‌గా అవతరిస్తోంది. పునరుత్పాదక ఇంధన వనరుల విషయంలో ఏపీ ప్రభుత్వం తీసుకుంటున్న పాలసీలు రిలయన్స్, అదానీ వంటి బడా సంస్థలను ఆకర్షిస్తున్నాయి. పరిశ్రమల స్థాపనకు కావాల్సిన భూమి, నీరు సమృద్ధిగా ఉండటం మరో సానుకూల అంశం. నూతన ప్రభుత్వం తీసుకువచ్చిన పారిశ్రామిక విధానం పెట్టుబడిదారులకు రెడ్ కార్పెట్ పరుస్తోంది. ఇన్సెంటివ్స్ విషయంలో స్పష్టత ఇవ్వడం కలిసొచ్చింది. గుజరాత్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాలు ఇప్పటికే పారిశ్రామికంగా సంతృప్త స్థాయికి చేరుకున్నాయనే వాదన ఉంది. అక్కడ భూసేకరణ క్లిష్టంగా మారడం, ట్రాఫిక్, కాలుష్య సమస్యలు వంటివి కొత్త పెట్టుబడులకు అవరోధంగా మారుతున్నాయి. మరోవైపు తెలంగాణలో హైదరాబాద్ మినహా ఇతర ప్రాంతాలకు పరిశ్రమల విస్తరణ ఆశించినంతగా జరగకపోవడం, రాజకీయ అనిశ్చితి వంటి అంశాలు ఆ రాష్ట్ర వాటా 9.5 శాతానికి పరిమితం కావడానికి కారణమయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పెట్టుబడిదారుల స్నేహపూర్వక పాలన, అనుమతుల ప్రక్రియలో వేగం, రంగాల వారీగా ప్రత్యేక విధానాలు ఈ విజయానికి ప్రధాన కారణాలుగా చెప్పాలి.. ముఖ్యంగా ఓడరేవుల అభివృద్ధి, పారిశ్రామిక కారిడార్లు, లాజిస్టిక్స్ నెట్‌వర్క్, విద్యుత్, డిజిటల్ మౌలిక వసతులపై ప్రభుత్వం పెట్టిన దృష్టి పెట్టుబడిదారుల విశ్వాసాన్ని మరింత బలపరిచింది. తయారీ రంగం, పునరుత్పాదక ఇంధనం, ఎలక్ట్రానిక్స్, డేటా సెంటర్లు, మౌలిక వసతుల రంగాల్లో దేశీయంతో పాటు అంతర్జాతీయ పెట్టుబడులు భారీగా ఏపీ వైపు తరలివస్తున్నాయి. పెట్టుబడిదారులతో మంత్రి నారాలోకేష్ నిరంతరం నిర్వహిస్తున్న చర్చలు, స్పష్టమైన విధాన దిశ, పాలనలో పారదర్శకత ఈ ప్రవాహానికి బలమైన పునాదిగా నిలుస్తున్నాయి. కేవలం కాగితాల మీద ఒప్పందాలే కాకుండా, గ్రౌండ్ లెవెల్‌లో పనులు మొదలయ్యేలా చూడటంలో ఏపీ ప్రభుత్వం చూపిస్తున్న శ్రద్ధ ఫలితాలను ఇస్తోంది. ఫోర్బ్స్ నివేదిక ఏపీ ప్రతిష్టను అంతర్జాతీయ స్థాయిలో పెంచింది. ఈ పెట్టుబడులు వాస్తవ రూపం దాల్చితే.. రానున్న రోజుల్లో లక్షలాది ఉద్యోగ అవకాశాలు, రాష్ట్ర ఆర్థిక ముఖచిత్రంలో సమూల మార్పులు తథ్యం. ఏదేమైనా వచ్చే ప్రతి పెట్టుబడి కేవలం గణాంకంగా కాకుండా, క్షేత్రస్థాయిలో ఫ్యాక్టరీలు, ఉద్యోగాలు, ప్రజలకు ఆదాయ అవకాశాలుగా మారాలి. దీర్ఘకాలిక భాగస్వామ్యాలు, యువతకు ఉపాధి కల్పన ప్రాధాన్యతా దిశగా రాష్ట్రంలో ప్రస్తుతం విద్య, ఐటీ, పారిశ్రామిక రంగాల్లో లోకేష్ మార్క్ స్పష్టంగా కనిపిస్తున్నది. చంద్రబాబు అనుభవం, లోకేశ్ యువతరం ఆలోచనలు జతకలిసి ఆంధ్రప్రదేశ్‌ను ఇన్వెస్ట్మెంట్ క్యాపిటల్ ఆఫ్ ఇండియాగా మారుస్తున్నాయనడంలో సందేహం లేదు.

# చెంగాళమ్మ ఆలయానికి వేమిరెడ్డి దంపతుల భారీ విరాళం

## - నిత్యాన్నదానానికి రూ. 6 లక్షలు అందజేత - అమ్మవారి ఆలయంలో ఛండీయాగం నిర్వహణ - ప్రజలందరిపై అమ్మవారి ఆశీసులు మెండుగా ఉండాలి




**నెల్లూరు, (రాజధాని వార్తలు):** దైవ కార్యక్రమాలకు తన వంతు అండగా నిలిచే నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి దంపతులు మరోసారి తమ ఉదారతను చాటుకున్నారు. శనివారం సూళ్ళురుపేటలో కొలువై ఉన్న చెంగాళమ్మ అమ్మవారిని దర్శించుకున్నవారు.. అమ్మవారి ఆశీసులు అందుకున్నారు. ఆలయంలో చేపట్టిన ఛండీయాగంలో పాల్గొన్నారు. అనంతరం ఆలయ అర్చకులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేసి వేదాశీర్వాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయంలో నిత్యాన్నదానానికి రూ.6 లక్షలు విరాళం అందజేశారు. ఈ మేరకు చెక్కును ఆలయ సహాయ కార్యదర్శి ప్రసన్న లక్ష్మి అందజేశారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి దంపతులను సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ శాలువాతో సన్మానించారు. అనంతరం వేమిరెడ్డి ప్రశాంతమ్మ మాట్లాడుతూ.. ఆరుద్ర నక్షత్రం పౌర్ణమి సందర్భంగా అమ్మవారి ఆలయంలో చండీ యాగం నిర్వహించామన్నారు. అమ్మవారిని దర్శించుకుని ఆశీసులు అందుకున్నామన్నారు. అలాగే అన్నదానానికి 6 లక్షలు అందజేశామని తెలియజేశారు.

ఈ నూతన సంవత్సరం రాష్ట్ర ప్రజలకు, జిల్లా, కోవూరు ప్రజలకు అమ్మవారి ఆశీసులు మెం డుగా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో టీడీపీ నాయ కులు బెజవాడ వంశీరెడ్డి, కేతంరెడ్డి వినోద్‌రెడ్డి, జనసేన నాయ కులు గుడి హరిరెడ్డి, ఆలయ అర్చకులు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎంని కలిసిన ఏపీ సచివాలయ సంఘం అధ్యక్షుడు రామకృష్ణ




**అమరావతి, (రాజధాని వార్తలు):** సీఎం చంద్రబాబు నాయుడుని ఏపీ సచివాలయ సంఘం అధ్యక్షుడు రామకృష్ణ సహా ఇతర సభ్యులు కలిశారు. కొత్తగా ఎన్నికైన సచివాలయ సంఘం కార్యవర్గాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు.

# లక్ష మొక్కల లక్ష్య సాధనే ధ్యేయం : వారధి ఫౌండేషన్ స్పష్టం

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** పర్యావరణ పరిరక్షణలో భాగంగా లక్ష మొక్కల లక్ష్య సాధనే ధ్యేయంగా వారధి ఫౌండేషన్ పని చేస్తుందని ఫౌండేషన్ అధ్యక్షులు పైడిమర్రి శ్రీరంగనాథ్, కార్యదర్శి ఆర్మాట్ శ్రీనివాసులు, కోశాధికారి దర్శి ప్రసాద్ రావు స్పష్టం చేశారు. ఇప్పటికే వేల మొక్కలను నాటి వాటిని సంరక్షిస్తున్నామని, మొత్తం లక్ష మొక్కలను నాటే కార్యక్రమాన్ని కొనసాగిస్తామని వారు వెల్లడించారు. ఇందులో భాగంగా శనివారం నెల్లూరు తల్పగిరి కాలనీలోని శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వారి దేవస్థానం ప్రాంగణంలో వారధి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఆలయ కమిటీ సభ్యుల విజ్ఞప్తి మేరకు ఆ ప్రాంగణంలో వందలాది మొక్కలు నాటడమే కాకుండా వాటికి ట్రీ గార్డులు కూడా ఏర్పాటు చేశారు. వారధి ఫౌండేషన్ అధ్యక్షులు పైడిమర్రి శ్రీరంగనాథ్, కార్యదర్శి ఆర్మాట్ శ్రీనివాసులు, కోశాధికారి దర్శి ప్రసాద్ తదితరులు, ఆలయ కమిటీ సభ్యులతో కలిసి మొక్కలు నాటి ట్రీ గార్డులు అమర్చారు.

కార్యక్రమం అనంతరం పైడిమర్రి శ్రీరంగనాథ్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా వారధి ఫౌండేషన్ లక్ష మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని, ఇప్పటికే వేలాది మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తున్నామని, త్వరలోనే లక్ష మొక్కలు పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్ అప్పల శ్రీనివాసరావు, దేవస్థాన అధ్యక్షులు శేషు యాదవ్, ఉపాధ్యక్షులు శ్రీనివాస రెడ్డి, కార్యదర్శి నాగరాజ రావు, కోశాధికారి మిట్టా వెంకటేశ్వర్లు, బిజెపి మహిళా మోర్చా కార్యదర్శి నాగలక్ష్మి పాల్గొన్నారు.

# అంగన్వాడి వర్కర్స్‌గా పదోన్నతి పొందిన అంగన్వాడీ మినీ వర్కర్స్

## - ఆర్డర్ కాపీలను అందజేసిన శాసనసభ్యులు వనమాడి కొండబాబు





**కాకినాడ, (రాజధాని వార్తలు):** కాకినాడ అర్బన్ పరిధిలో అంగన్వాడి వర్కర్స్‌గా పదోన్నతి పొందిన 10 మంది అంగన్వాడీ మినీ వర్కర్స్ కు జగన్నాధపురం శాసనసభ్యుల వారి క్యాంపు కార్యాలయం ఉంది నిర్వహించిన కార్యక్రమంలో ఆర్డర్ కాపీలను కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు అంగన్వాడి మినీ వర్కర్స్కు అందజేశారు. ఈ సందర్భంగా వనమాడి కొండబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అంగన్వాడి సెంటర్ నందు అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తూ అంగన్వాడి కేంద్రాల అభి వృద్ధికి సహకరిస్తున్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ జ్యోతి, దయామని, శ్రీ గౌరీ, అరుణశ్రీ, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

# పొంగూరు నారాయణ సహకారంతో మెగా వాటర్ పైప్ లైను పనులను పరిశీలించిన కార్పొరేటర్ రామకృష్ణ





**నెల్లూరు సిటీ, (రాజధాని వార్తలు):** నియోజకవర్గ పరిధిలోని 47వ డివిజన్ ప్రజల తాగునీటి కష్టాలను తీర్చేందుకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా వాటర్ పైప్‌లైన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ప్రతి ఇంటికిడివిజన్‌లోని ప్రతి గడపకూ శుద్ధి చేసిన మినరల్ వాటర్ అందించాలనే లక్ష్యంతో చేపట్టిన ఈ పనులను 47వ డివిజన్ కార్పొరేటర్ పోట్లూరి రామకృష్ణ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పోట్లూరి రామకృష్ణ మాట్లాడుతూ.. మెగా వాటర్ ప్రాజెక్టులో భాగంగా డివిజన్‌లోని ప్రతి గడపకూ అత్యాధునిక పైప్‌లైన్ల ద్వారా మినరల్ వాటర్‌ను నేరుగా ఇంటింటికీ కనెక్షన్ ఇచ్చే ప్రక్రియ కొనసాగుతోందని అలాగే మెగా వాటర్ పైప్ లైన్ కనెక్షన్ లేనివారు సచివాలయంలో కానీ కార్పొరేటర్ రామకృష్ణ మరియు స్థానిక నాయకులు కార్యకర్తలకు తెలియజేయవలసిందిగా తెలిపారు.

# పూర్ణా మార్కెట్‌ను మోడల్ మార్కెట్‌గా తీర్చిదిద్దుతాం : ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

## - మార్కెట్‌లో అధునాతన స్థాయిలో సదుపాయాల కల్పనలు ప్రణాళిక సిద్ధంగా ఉందని స్పష్టం చేసిన ఎమ్మెల్యే - మార్కెట్‌లో సి సి కెమెరాలు, మంచినీటి సదుపాయం, సెక్యూరిటీ ఏర్పాటు, మరుగుదొడ్లు, లైట్లు వంటి పలు సదుపాయాలను త్వరలో ఏర్పాటు





**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** సర్దార్ వల్లభాయ్ పటేల్ మార్కెట్ వర్తక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య సమావేశంలో దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మరియు స్థానిక ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో స్థానిక వర్తక సంఘం నేతలు మరియు సభ్యుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పూర్ణా మార్కెట్ అభివృద్ధికి సంబంధించిన ప్రణాళికను వివరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ గత కొన్ని రోజులు క్రితం అగ్ని ప్రమాదం జరిగిన షాపులకు పరిహారం అందజేయడం తోపాటు షాపుల నిర్మాణానికి సహకారం అందిస్తామని తెలియజేశారు. అదేవిధంగా మార్కెట్‌లో సిసి కెమెరాలు, మంచినీటి సదుపాయం, సెక్యూరిటీ ఏర్పాటు, మరుగుదొడ్లు, లైట్లు ఏర్పాటు చేయడం వంటి సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. స్థానిక సిఐ ప్రసాద్, స్థానిక కమిషనర్ మల్లయ్య నాయుడు పూర్తి సహకారం అందిస్తారని, ప్రతి ఒక్కరు ఒకరికి ఒకరు సహకారం చేసుకుంటూ మోడల్ మార్కెట్‌గా అభివృద్ధికి తోడ్పాటు అందించాలని తెలిపారు.

నియోజవర్గ అభివృద్ధిలో కీలక పాత్ర వహిస్తున్న ఎమ్మెల్యేకి వర్తక సంఘం పెద్దలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం పెద్దలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# వెస్ట్ జోన్ కార్యాలయాన్ని ప్రారంభించిన పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే పి.జి.వి.ఆర్. నాయుడు (గణబాబు), జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్




**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** విశాఖ నగర అభి వృద్ధి దిశగా, జిపిఎంసి పరిపాలన సౌలభ్యం కొరకు జోనల్ పునర్వస్తీకరణ చేయడం జరిగిందని పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ పి.జి.వి.ఆర్. నాయుడు (గణబాబు), జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. శనివారం వారిరు వురు జీవీఎంసీ 52వ వార్డు పరిధిలోని ఎన్ఏడి జంక్షన్ గౌరీ నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన వెస్ట్ జోనల్ కార్యాలయాన్ని కార్పొరేటర్లు శరగడం రాజశేఖర్, గల్లా చిన్న, వెస్ట్ జోనల్ కమిషనర్ బి.రాము, ఇతర జోనల్ అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వారు జోనల్ కార్యాలయంలో గల అన్ని విభాగాలను ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం కొరకు మహా విశాఖ పట్నం నగరపాలక సంస్థ పరిధిలోని 8 జోన్లను 10 జోన్లుగా పునర్వ్యవస్థీకరణ చేస్తూ ఇచ్చిన ఉత్తర్వులు మేరకు 10 జోనల్ కార్యాలయాలను ప్రారంభించడం జరిగిందని, అందులో భాగంగా 52 వార్డు పరిధిలో ఎన్ఏడి వద్ద వెస్ట్ జోన్ జోనల్ కార్యాలయాన్ని జీవీఎంసీ కమిషనర్‌తో కలిసి ప్రారంభించామని తెలిపారు. ప్రజలకు చేరువలో రాజకీయ నాయకులు, అధికారులు ఉంటే అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఫలాలు అందరికీ అందుతాయిని తెలిపారు. అలాగే ఇకపై ఈ జోనల్ కార్యాలయాలలో ప్రభుత్వ సేవలు అన్ని అందుబాటులో ఉంటాయని తెలిపారు. అలాగే వెస్ట్ జోన్ పరిధిలో సుదీర్ఘకాలం పెండింగ్లో ఉన్న సమస్యలను, రహదారుల విస్తరణ, పలు ఇంజనీరింగ్ పనులు, టిడ్కో గృహాలు, ప్రజలకు అందించే తాగునీరు, వీధి దీపాల నిర్వహణ మొదలైన సమస్యలను పరిష్కరించాలన్నారు. అనంతరం జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ మాట్లాడుతూ జనాభాకు అనుగుణంగా ప్రజలకు అందుబాటులో పరిపాలన సౌలభ్యం కొరకు 10 జోనల్ కార్యాలయాలను ఏర్పాటు చేయడం జరిగిందని నూతనంగా ఏర్పాటు చేసిన వెస్ట్ జోన్ కార్యాలయంలో ప్రజలు ప్రభుత్వం అందించిన సేవలను వినియోగించుకోవాలని, అధికారులు, ఉద్యోగులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సేవలను ప్రజలకు అందించేలా చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని అధికారులకు, ఉద్యోగులకు సూచించారు. వెస్ట్ జోను నూతన ప్రదేశంలో ఏర్పాటు అయినందున ప్రజలకు అవగాహన కల్పించే దిశగా సచివాలయ కార్యదర్శులు ప్రజలకు తెలియపరచాలని కమిషనర్ ఆదేశించారు.

# జనవరి 3 ను జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలి




**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** సామాజిక నియ మాలు, మత విశ్వాసాలు, సంప్రదాయాలు, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా పనిచేసిన, దేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యా యురాలు సావిత్రి బాయి పూలే జన్మదినాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని అలాగే వైజాగ్ ఆర్కే బీచ్ రోడ్‌లో ఆమె విగ్రహం పెట్టాలని భారత నాస్తిక సమాజం జాతీయ సమన్వయకర్త జె రవి అన్నారు. ఈరోజు సావిత్రి బాయి పూలే 195 వ జన్మదినాన్ని జి వి ఎం సి ఎదురుగా సంస్థ నిర్వహించింది. ఈ సందర్భంగా సంస్థ రాష్ట్ర నాయకులు టి శ్రీరామ మూర్తి మాట్లాడుతూ ఆధునిక భారత దేశ ప్రప్రథమ మహిళా ఉపాధ్యాయునిగా, స్త్రీ విముక్త పోరాట యోధురాలిగా, విద్యను అందరికీ అందించాలని సావిత్రి బాయి పూలే విశేష కృషి చేశారన్నారు. అందులో భాగంగానే పూలే దంపతులు సుమారు 18 స్కూళ్లను నిర్మించడమే కాకుండా, ఆ స్ఫూర్తిని వాళ్ళు తమ జీవితాంతం కాపాడుకుని చరిత్రలో మైలురాళ్లుగా నిలిచిపోయారన్నారు. మానవ హక్కుల గురించి, ఇతర సామాజిక సమస్యల గురించి స్త్రీలను చైతన్య పరచటమే కాకుండా, కుల, పితృస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా కృషి చేశారన్నారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా, స్త్రీల సాధికారత కోసం, వితంతువుల సంక్షేమం కోసం పూలే దంపతులు ఎంతో కృషి చేశారని సంస్థ జిల్లా నాయకులు వై నూకరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో రాంప్రభు, విజ్ఞానంద్, శ్యామల, సునీత, పి.సత్యనారాయణ, ఏ. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ఉపాధి హామీ పథకంపై ఆంధ్రప్రదేశ్ శాసనసభ తీర్మానం చెయ్యాలి : ప్రియాంక దండి



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** యూపిఏ ప్రభుత్వ హయాంలో అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ నేతృత్వంలో పనులు లేని సమయంలో ఉపాధి కలిపించాలి అనే శంకల్పంతో గ్రామాల్లో ప్రజలకు సంవత్సరానికి 100 రోజులు ఉపాధి పొందేల తీసుకు వచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం ప్రస్తుతం కేంద్రంలో ఉన్న ఎన్‌డిఏ ప్రభుత్వం ఆ పథకా నికి గాంధీ పేరు తొలగించడమే కాకుండా దాని స్వరూపం మార్చిందని, ప్రస్తుతం సడలింపు చేసిన చట్టం అమలు అయితే 40% రాష్ట్ర ప్రభుత్వాలు భరించాలి, ఆంధ్రప్రదేశ్ మీద 4 వేల కోట్లు భారం పడుతుందని విశాఖ తూర్పు నియోజకవర్గ ఇంచార్జ్ ప్రియాంక దండి వివరించారు. ఆంధ్రప్రదేశ్ ఇప్పటికే అప్పులలో కూరుకుపోయిందని, కేంద్ర ప్రభుత్వం నిర్ణయం వల్ల మరిన్ని అప్పులు పెరిగే అవకాశం ఉందని, కాంగ్రెస్ పార్టీ దేశ వ్యాప్త నిరసనలు చేయనుందని, ఫిబ్రవరి 2న అనంతపురం జిల్లా బండ్లపల్లి గ్రామంలో నిరసన చేస్తున్నామని ఈ నిరసనలో కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు సోనియా గాంధీ, మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ పాల్గొంటారని ఆమె తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాత చట్టానే కొనసాగించాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని ప్రియాంక డిమాండ్ చేసారు. ఇప్పటికే ప్రతిపక్ష వైసీపీ ఉపాధి హామీ పథకం సడలింపుపై రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు చేస్తామని ప్రకటించిందని కూటమి ప్రభుత్వం మేలుకోవాలని ప్రియాంక డిమాండ్ చేసారు.

# మూమెంట్ 21 ఆధ్వర్యంలో జాతీయ అధ్యాపక దినోత్సవ వేడుకలు

**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** మూమెంట్ 21 ఆధ్వర్యంలో శనివారం నాడు ఆంధ్ర యూనివర్సిటీలోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం దగ్గర క్రాంతి జ్యోతి, చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 195వ జయంతిని పురస్కరించుకుని జాతీయ అధ్యాపక దినోత్సవంగా నిర్వహించారు మొదటిగా అమ్మ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి మరియు మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల అలంకరణ చేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి మూమెంట్ 21 విశాఖపట్నం జిల్లా కోఆర్డినేటర్ బెన్నీ శివకుమార్ అధ్యక్షత వహించి సావిత్రిబాయి పూలే జీవితంలోనీ ముఖ్య ఘట్టాలను భారతదేశపు మొట్టమొదటి అధ్యాపకురాలుగా హెడ్మాస్టర్‌గా రచయితగా మహిళల కోసం అణగారిన వర్గాల కోసం పాఠశాలలు ఏర్పాటు చేసిన విద్యావేత్తగా పోరాటశీలిగా ఆమె గొప్పతనాన్ని వివరించారు. తరువాత మాజీ రిజిస్టర్, ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం రాజమండ్రి మరియు ప్రస్తుతం హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్, డిపార్ట్మెంట్ ఆఫ్ హ్యూమన్ జెనెటిక్స్ ప్రొఫెసర్ గోడి సుధాకర్ మాట్లాడుతూ ఈరోజు భారతదేశంలో మరియు ఆంధ్రప్రదేశ్లో విద్య ఉద్యోగ రంగాలలో మహిళల శాతం పెరిగినది అంటే దానికి కారణం సావిత్రిబాయి పూలే పోరాటమని తెలియజేశారు. అదే విధంగా ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ హెడ్, ప్రొఫెసర్ షారోన్ రాజ్ మాట్లాడుతూ బ్రిటీష్ పరిపాలన దగ్గర నుంచి ఇప్పటివరకు వచ్చిన విద్యాసంస్కరణల గురించి సావిత్రిబాయి పూలే మరియు





జ్యోతిబా పూలే త్యాగాలను వివరించి బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో విద్యాహక్కును ఏ విధంగా పొందుపరిచారో తెలియపరిచారు అదేవిధంగా హెడ్, డిపార్ట్మెంట్ ఆఫ్ మెరైన్ లివింగ్ రిసోర్స్, ప్రొఫెసర్ రమేష్ మాట్లాడుతూ చరిత్రలో రాయిని సామాజిక పోరాట వీరుల గురించి మనము అధ్యయనం చేసి సమాజానికి తెలియజేయాలని సావిత్రిబాయి పూలే జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శమని తెలియపరిచారు. అదేవిధంగా డా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఈ దేశంలో బ్రాహ్మణీయ భావజాలంపై తిరుగులేని పోరాటం చేసినటువంటి పోరాట యోధులు మహాత్మ జ్యోతిరావు పూలే మరియు సావిత్రిబాయి పూలే అని తెలియజేశారు. సింహాద్రి మాట్లాడుతూ దేశంలోని ప్రతి వ్యక్తికి నాణ్యమైన విద్యను అందే విధంగా ప్రభుత్వాలు పనిచేయాలని తెలియపరిచారు. డాక్టర్ ముసుకు ప్రసాద్ మాట్లాడుతూ దేశంలో ప్రజల కోసం మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే దంపతులు పిల్లల పుట్టకుండా ఆపరేషన్ చేయించుకుని సమాజంలోని అభాగ్యులను బహుజనులను శూద్రులను అగ్రకుల వితంతువులను హక్కున చేర్చుకుని వారికోసం జీవితాన్ని త్యాగం చేశారని తెలియజేశారూ డాక్టర్ బోరుగడ్డ సుబ్బయ్య మాట్లాడుతూ దేశంలో అసమానత్వం వివక్ష అణిచివేత దోపిడీ బాల్య వివాహాలు సతీ సహగమనం వితంతువులకు శిరోమండనం వంటి అనేక సామాజిక రుగ్మతలే చట్టముగా ధర్మంగా బ్రాహ్మణీయ వ్యవస్థ కొనసాగిస్తూ ఉంటే వాటికి ఎదుర్కొని స్వేచ్ఛ సమానత్వం సమన్యాయం సౌభ్రతత్వం అందరికీ నాణ్యమైన విద్య మనుషులందరూ ఒకటే అనే సమన్యాయం కలిగిన ఒక ప్రత్యామ్నాయ సాంస్కృతికి నాంది పలికిన దీశాలి అని అందుకే అమ్మ సావిత్రిబాయి పూలే సమానత్వ సంస్కృతికి మూలమని విద్యార్థులు అందరూ మాతృభాషతో పాటు ఇంగ్లీషులో నేర్చుకుని ప్రపంచాన్ని చదవాలని 18వ శతాబ్దంలోనే చెప్పి పాటించారని ఇంటి నుంచి వెలివేసినప్పుడు భారతదేశంలో మొట్టమొదటి ముస్లిం మహిళ టీచర్ ఫాతిమా షేక్ మరియు సోదరుడు పూలే దంపతులకు ఆశ్రమాన్ని కల్పించి పాఠశాలల నిర్మించడానికి సహకారం అందించారని భారతదేశంలో తెలంగాణ రాష్ట్రం సావిత్రిబాయి పూలే జన్మదిన మహిళా అధ్యాపక దినోత్సవంగా ఘనంగా నిర్వహిస్తుందని అదేవిధంగా భారతదేశము సావిత్రిబాయి పూలే జన్మదినాన్నీ జాతీయ అధ్యాపక దినోత్సవంగా అధికారికంగా ప్రకటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ వుంద్రుకొండ హరిబాబు డాక్టర్ కొండపల్లి రతన్ రాజు, రాంబాబు, పీతాని ప్రసాద్, డాక్టర్ దేవానంద, కిషోర్, పందిరి ఆనందరావు మరియు మూమెంట్ 21 నాయకులు మరియు సభ్యులు ప్రొఫెసర్ బిఎస్ఎస్ఎన్ మూర్తి, డాక్టర్ మృత్యుంజయ్, శోభన్, శివ, ప్రసాద్ రావు, చిన్నారావు, సందీప్ హర్షవర్ధన్, గురునాయుడు మరియు విద్యార్థి నాయకులు గుడిమాటి వర్ధన్ బాబు, అమీర్ సాహెల్, శ్రీకాంత్, ధీరజ్ తదితరులు పాల్గొని బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే ఆలోచన విధానాన్ని ఈ దేశంలో నలుమూలలకు తీసుకెళ్తామని భారత రాజ్యాంగాన్ని కాపాడుతామని వాగ్దానం చేశారు ఈ కార్యక్రమంలో జననాట్యమండలి నుండి కృష్ణ సావిత్రిబాయి పూలే పై పాటలతో అలరించారు.

# సంపాదకీయం

## పరిశోధనలేని విమర్శ పునాదిలేని మేడ

ఇటీవల 'ప్రమాణాల్లేని నేటి విమర్శ' (వివిధ: 03-11- 2025) అంటూ సుంకర గోపాలయ్య రాసిన వ్యాసానికి స్పందనగా, నేను రాసిన 'బహుళ స్వరాల నేటి విమర్శ' (10-11-2025) వ్యాసంపై, శ్రీరామ్ పుప్పాల 'పరిశో ధనలు విమర్శ కానేరవు' (24-11-2025) అంటూ ప్రతిస్పందించారు. శ్రీరామ్ వ్యాసం ఏకపక్ష నిర్ధారణలకే పరిమితమైంది. ముఖ్యంగా, పరిశోధనలు విమర్శగా పరిగణింపబడవని వారు చేసిన నిర్ధారణ, సాహిత్య విద్యార్థులను, పరిశోధకులను గందరగోళంలోకి నెట్టేసే ప్రమాదం ఉంది. పరిశోధన వేరు, విమర్శ వేరు అని సిద్ధాంతీకరించడం పైకి సులువుగానే కనిపిస్తుంది. కానీ, లోతైన పరిశోధన లేకుండా సరైన విమర్శ ఎలా పుడుతుంది? అనేది మౌలికమైన ప్రశ్న. పునాది లేకుండా మేడ కట్టాలనుకోవడం ఎంత అవివేకమో, పరిశోధన లేకుండా విమర్శ చేయాలనుకోవడం కూడా అంతే అశాస్త్రీయం. ప్రఖ్యాత సాహిత్య విమర్శకులు రెఫర్ చేసే గ్రంథం 'థియరీ ఆఫ్ లిటరేచర్'. ఇందులో ప్రముఖ విమర్శకులు పరిశోధన, విమర్శల మధ్య విభజనను తీవ్రంగా వ్యతిరేకించారు. 'ప్రాక్టికల్ క్రిటిసిజమ్' (1929) పూర్తిగా ప్రయోగశీలమైన పరిశోధన వంటిదే. ప్రముఖ విమర్శకులు, పరిశోధకులు జి.వి. సుబ్రహ్మణ్యం తన 'తెలుగు సాహిత్య విమర్శ ఆంగ్ల ప్రభావం' గ్రంథంలో ఈ సంబంధాన్ని ఎంతో గొప్పగా విశ్లేషించారు. "విమర్శ వేదం వంటిదైతే, పరిశోధన వేదాంతమైన ఉపనిషత్తు వంటిది. వేద విజ్ఞానం లేనిది ఉపనిషద్ రహస్యం ఉన్మీలించదు. సాహిత్య పరిశోధనం సాహిత్య సిద్ధాంత దర్శన ప్రతిపాదన రూపంగా ఫలిస్తుంది. దానికి సాధనమైన సాహిత్య విమర్శ దాని సమగ్ర ఫలసిద్ధికి తోడ్పడుతుంది" అని అంటారు. ఎస్.వి. రామారావుతో పాటు పరిశోధన ఫలితంగా వెలువడే సిద్ధాంత గ్రంథాలను మన పెద్దలు 'విమర్శ గ్రంథాలు' గానే గుర్తించారు. పరిశోధన గ్రంథాలు కేవలం డిగ్రీల కొరకే పరిమితం కావు, అందులో కొన్ని అత్యుత్తమ సాహిత్య విమర్శ గ్రంథాలుగా కూడా గుర్తింపు పొందాయి అనడానికి సాహిత్య అకాడమీ అందించిన పురస్కారాలే ప్రత్యక్ష సాక్ష్యం. 'సిద్ధాంత అన్వయాలు సిద్ధాంతాలు కావు' అని శ్రీరామ్ తీసిపారేయడం ఆధునిక విమర్శనా రీతులను అర్థం చేసుకోలేకపోవడమే. 'శుద్ధ సిద్ధాంతం' అనేది రోజుకొకటి పుట్టదు. 'సిద్ధాంత అన్వయం' అనేది యాంత్రికమైన ప్రక్రియ కాదు, అది ఒక సృజనాత్మకమైన పరిశోధన. ఒక సిద్ధాంతాన్ని ఒక కొత్త సాహిత్యానికి అన్వయించినప్పుడు, ఆ సిద్ధాంత పరిధి విస్తరిస్తుంది లేదా సవరించబడుతుంది. అదే కొత్త సిద్ధాంత నిర్మాణానికి తొలిమెట్టు. ఉదాహరణకు, జి.వి. సుబ్రహ్మణ్యం 'వీర రసము' గ్రంథాన్ని పరిశీలిద్దాం. ఇది 'సిద్ధాంత అన్వయం' ఎంతటి సృజనాత్మక పరిశోధనో చెప్పడానికి ఒక గొప్ప తార్కాణం. అలాగే వెల్చేరు నారాయణరావు 'తెలుగులో కవితా విప్లవాల స్వరూపం' అనేది మార్క్సిస్టు దృక్పథంతో, సామాజిక పరిణామాల నేపథ్యంలో తెలుగు కవిత్వాన్ని విశ్లేషించిన ఒక పరిశోధనా గ్రంథం. ఇది పరిశోధన, విమర్శల కలయికకు ఉత్తమ ఉదాహరణ. శ్రీరామ్ 'బహుళత్వాన్ని' నిరాకరిస్తున్నారు. కానీ, వడలి మందేశ్వరరావు తమ 'విమర్శ: నాటి నుండి నేటికి' గ్రంథంలో చెప్పినట్లు, "ఏ వాదానికి చెందిన కవిత అయినా, ఆ వాదపు దృక్పథానికి లోబడే రచన సాగించాలి. ఆ వాదం నిర్ణయించే ప్రమాణాలతోనే ఆ రచన విలువ నిర్ణయింపబడుతుంది". అంటే అభ్యుదయ కవిత్వానికి మార్క్సిస్ట్ దృక్పథం, విప్లవ కవిత్వానికి నిబద్ధత ఎలాగైతే ప్రమాణాలుగా మారాయో, ఆధునిక బహుళ ధోరణులకు వాటికి సంబంధించిన కొత్త ప్రమాణాలే శాస్త్రంగా మారుతాయి. గొంగళి పురుగు సీతాకోక చిలుకగా మారుతున్నప్పుడు, గొంగళి పురుగు రూపం పోయిందని బాధ పడటం ఎంత అసమంజసమో, పాత కాలపు విమర్శ పద్ధతులు మారాయని బాధపడటం అంతే అసమంజసం. ఈ మార్పును ఆహ్వానిద్దాం. పరిశోధనను, శాస్త్రీయ విశ్లేషణను విమర్శ క్రమంలో భాగం చేద్దాం. అప్పుడే తెలుగు సాహిత్య విమర్శ మరింత ఆరోగ్యంగా, బలంగా ఎదుగుతుంది.

## ఏపీ ప్రాజెక్టులపై మంత్రి ఉత్తమ్ సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్, (రాజధాని వార్తలు):** ఏపీ ప్రాజెక్టులపై తెలంగాణ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. పోలవరం– నల్లమల్ల సాగర్ ప్రాజెక్టులను తాము అన్ని ఫోరమ్‌లలో వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశారు. మాజీ మంత్రి హరీశ్‌రావు చూపిస్తున్న లేఖ ఈ ప్రాజెక్టులకు సంబంధించినది కాదని క్లారిటీ ఇచ్చారు. పోలవరం– నల్లమల్ల ఇంటర్ స్టేట్ రూల్స్‌కు వ్యతిరేకమని జీఆర్ఎంబీకి తామే లేఖ రాశామని ప్రస్తావించారు. తమ అభిప్రాయాన్ని జీఆర్ఎంబీ కూడా సమర్థించిందని గుర్తు చేశారు. సోమవారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో చిట్ చాట్ చేశారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. పోలవరం–నల్లమల్ల ప్రాజెక్టును మహారాష్ట్ర, కర్ణాటక కూడా వ్యతిరేకిస్తున్నాయని తెలిపారు. సుప్రీంకోర్టులో తెలంగాణ వాదనలను బలంగా వినిపించాలని న్యాయవాది అభిషేక్ సింఘ్వీకి సూచించామని పేర్కొన్నారు. ఈ కేసును వచ్చే సోమవారానికి సుప్రీంకోర్టు వాయిదా వేసిందని తెలిపారు. రిట్ పిటిషన్‌లో కాదని.. సూట్ పిటిషన్‌లో రావాలని తమకు సుప్రీంకోర్టు సూచించిందని అన్నారు. ఈ కేసులో స్టే ఇవ్వాలని సుప్రీంకోర్టును వచ్చే సోమవారం కోరుతామని తెలిపారు. వచ్చే విచారణకు తాను కూడా ప్రత్యక్షంగా హాజరవుతానని స్పష్టం చేశారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. ఒకటి, రెండు రోజుల్లో మరోసారి న్యాయవాదులతో సమావేశం అవుతామని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే రాయలసీమ ఎత్తిపోతల పథకం నిలిపివేశారని స్పష్టం చేశారు. గతంలో ఈ పథకం ఆగిపోయి ఉంటే బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు చెప్పలేదని ప్రశ్నల వర్షం కురిపించారు.

# చంద్రబాబు నాయుడు పాలనలో రైతులు సుభిక్షంగా ఉన్నారు

- బుచ్చిరెడ్డి పాళెం మండలం రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణి - ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నాను - పట్టాదార్ పాస్ పుస్తకాలతో రైతుల భూములకు భద్రత - పట్టాదార్ పాస్ బుక్ పై గల క్యు ఆర్ కోడ్ స్కాన్ చేసి భూమి వివారాలు తెలుసుకోవచ్చు - దశాబ్దాల తరబడి పూడికలు తీయని కాలువలను బాగు చేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందించాం - గతమెన్నడు లేనివిధంగా గిట్టుబాటు ధర కల్పించి, ధాన్య సేకరణ చేసిన 24 గంటలలో రైతుల ఖాతాలలో డబ్బులు వేసాం - మూడు విడతలుగా 7 వేల మెట్రిక్ టన్నుల యూరియా పంపిణి చేసి సన్నకారు రైతులను ఆదుకున్నాం - 5 లక్షల 70 వేల రూపాయలు నిధులు కాగులపాడు గ్రామాభివృద్ధికి కేటాయించాం - త్వరలోనే కాగులపాడు జొన్నవాడ లింక్ రోడ్డు మరియు కోవూరు కాలువ బ్రిడ్జి నిర్మాణాన్ని ప్రారంభిస్తాం : ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసి రాష్ట్ర ప్రభుత్వ రాజముద్రతో రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలు అందచేసి ఎన్నికల నాటి హామిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమలు చేశారన్నారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలు అందచేసే కార్యక్రమంలో భాగంగా బుచ్చిరెడ్డి పాళెం మండలం కాగులపాడు గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి స్థానిక టిడిపి నాయకులు ఘన స్వాగతం పలికారు. బుచ్చిరెడ్డిపాళెం మండలానికి చెందిన చల్లాయపాళెం 458, పెనుబల్లి 596, పంచేడు 578, దామరమడుగు 752. జొన్నవాడ 268, కలయ కాగొల్లు 334, శ్రీరంగరాజపురం 133, రేబాల 945, నాగమాంబాపురం 269, మినగల్లు 368 కొత్తగా మంజూరైన 4 వేల 713 పట్టాదార్ పాస్ పుస్తకాలను రైతులకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ తాను ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నట్టు వెల్లడించారు. గత ప్రభుత్వం అన్నదాతల పాలిట శాపంగా తీసుకువచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసి రాష్ట్ర ప్రభుత్వ రాజముద్రతో పట్టాదార్ పాస్ పుస్తకాలతో రైతుల భూములకు సిఎం చంద్రబాబు నాయుడు రైతుల భూములకు భద్రత కల్పించారన్నారు. అత్యాధునిక సాంకేతికతో రూపొందించిన పట్టాదార్ పాస్ బుక్‌పై గల క్యు ఆర్ కోడ్ స్కాన్ చేసి భూమి వివారాలు తెలుసుకోవచ్చని సర్వే నెంబర్లు, పేర్లలో ఏవైనా పొరపాట్లు దొర్లి వుంటే సరిదిద్దుకోవచ్చు అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చాక దశాబ్దాల తరబడి పూడికలు తీయని కాలువలను కొన్ని ప్రభుత్వ పరంగాను మరికొన్ని విపిఆర్ ఫౌండేషన్ ద్వారా బాగు చేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందించామన్నారు. గతమెన్నడు లేనివిధంగా గిట్టుబాటు ధర కల్పించి, ధాన్య సేకరణ చేసిన 24 గంటలలో రైతుల ఖాతాలలో హమాలీ కూలీలతో సహా వేసిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. మూడు విడతలుగా 7 వేల మెట్రిక్ టన్నుల యూరియా పంపిణి చేసి సన్నకారు రైతులను ఆదుకున్నాంమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన 20 నెలల కాలంలో అమలు చేసిన అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, మత్స్యకార భరోసా, స్త్రీశక్తి తదితర సంక్షేమ పథకాల గురించి ఆమె ప్రజలకు వివరించారు. గత ఐదేళ్లలో తట్టెడు మట్టికి నోచుకోని గ్రామీణ ప్రాంత రోడ్ల దుస్థితికి నేటికీ ఎంతో మార్పు వుందన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచాక కాగులపాడు గ్రామంలో 50 లక్షల 70 వేల రూపాయలతో తాగునీరు, రోడ్లు, హాస్పిటల్ తదితర అభివృద్ధి కార్యక్రమాలను ఈ సందర్భముగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు గుర్తు చేశారు.

2 కోట్ల రూపాయలతో కాగులపాడు జొన్నవాడ లింక్ రోడ్డు మరియు కోవూరు కాలువ బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి పాళెం తహసీల్దారు అంబటి వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ రంతులయ్య బుచ్చి అగ్రికల్చరల్ బ్యాంక్ ఛైర్మెన్ ఏటూరి శివరామకృష్ణారెడ్డి, వవ్వేరు బ్యాంక్ డైరెక్టర్ మద్దసాని మాల్యాద్రి, టిడిపి సీనియర్ నాయకులు యర్రంరెడ్డి గోవర్ధన్ రెడ్డి, బత్తల హరికృష్ణ, కోడూరు కమలాకర్ రెడ్డి, చేనేత సంఘ నాయకులు కెవి శేషయ్య, స్థానిక నాయకులు ఎడెం ప్రసన్న కుమార్ రెడ్డి, రవి నాయుడు, ప్రతాప్‌లతో పాటు టిడిపి యూనిట్, క్లస్టర్, బూత్ కమిటీ ఇంచార్జీలు పాల్గొన్నారు.

# సావిత్రీబాయి ఫూలే 195వ జయంతి వేడుకలు




**కాకినాడ, (రాజధాని వార్తలు):** జెఎన్‌టియుకె ప్రాంగణంలో ది.03.01.2026 శనివారం భారత ప్రప్రథమ మహిళా ఉపాధ్యాయిని క్రాంతి జ్యోతి సావిత్రీబాయి ఫూలే 195వ జయంతి వేడుకలను ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ & టెక్నాలజీ (ఐఎస్) వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉపకులపతి ప్రొ. సి.ఎస్.ఆర్.కె ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరు కాగా గౌరవ అతిథులుగా రెక్టార్ ప్రొ.పి.సుబ్బారావు, రిజిస్ట్రార్ ప్రొ.ఆర్.శ్రీనివాసరావు, యుసిఇకె ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ ప్రొ.ఎన్.మోహన్ రావులు విచ్చేసి సావిత్రీబాయి ఫూలే విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొ.సి.ఎస్.ఆర్.కె ప్రసాద్ మాట్లాడుతూ, సావిత్రిబాయి ఫూలే భారతదేశ మహిళా విద్యకు పునాది వేసిన మహానీయురాలని కొనియాడారు. విద్య అనేది కొద్దిమందికే పరిమితమై ఉన్న కాలంలోనే బాలికలు, అణగారిన వర్గాల కోసం పాఠశాలలు స్థాపించి సమాజంలో చైతన్యం తీసుకు వచ్చిన దూరదృష్టి ఆమెదని తెలిపారు. సావిత్రిబాయి ఫూలే గారి జీవితం విద్యతో పాటు ధైర్యం, నైతిక విలువలు, సామాజిక బాధ్యత కలిసినప్పుడే నిజమైన పరివర్తన సాధ్యమవుతుందనే విషయానికి నిదర్శనమని పేర్కొన్నారు. నేటి విద్యార్థులు ఆమె చూపిన మార్గాన్ని అనుసరించి జ్ఞానంతో పాటు మానవీయత, సమానత్వ భావనలను అలవరుచుకోవాలని సూచించారు. విశ్వవిద్యాలయాలు కేవలం డిగ్రీలు అందించే కేంద్రాలుగా కాకుండా, సామాజిక మార్పుకు నాయకులను తయారు చేసే కేంద్రాలుగా మారాలి అని అన్నారు. ఈ సందర్భంగా రెక్టార్ ప్రొ.పి.సుబ్బారావు మాట్లాడుతూ, సావిత్రిబాయి ఫూలే గారు భారత సమాజంలో విద్య ద్వారా విప్లవాత్మక మార్పును తీసుకొచ్చిన మహానీయురాలని పేర్కొన్నారు. మహిళలు, అణగారిన వర్గాలకు విద్య అందించాలనే ఆమె సంకల్పం నేటికీ మార్గదర్శకంగా నిలుస్తోందని అన్నారు. విద్య అనేది వ్యక్తిగత అభివృద్ధితో పాటు సమాజాన్ని సంస్కరించే శక్తిగా ఉండాలని సావిత్రిబాయి ఫూలే గారి జీవితం బోధిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ప్రొ.ఆర్.శ్రీనివాసరావు మాట్లాడుతూ, సావిత్రిబాయి ఫూలే గారు భారతదేశంలో మహిళా విద్యకు వెలుగునిచ్చిన మహనీయు రాలని కొనియాడారు. సమాజంలో ఎన్నో ప్రతిబంధకాలు ఎదురైనా విద్యనే ఆయుధంగా చేసుకొని సామాజిక మార్పుకు దారితీసిన ఆమె జీవితం ప్రతి విద్యార్థికి ఆదర్శమని పేర్కొన్నారు. నేటి విద్యార్థులు సావిత్రిబాయి ఫూలే గారి ఆశయాలను ఆదర్శం గా తీసుకొని జ్ఞానం, నైతిక విలువలు, సామాజిక బాధ్యతతో కూడిన వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సముద్ర ప్రతాప్ నౌక జలప్రవేశం.. ప్రారంభించిన రాజ్‌నాథ్ సింగ్



**పనాజీ:** సముద్ర జలాల్లో కాలుష్యాన్ని నియంత్రించే అధునాతన సాంకేతికతతో దేశీయంగా తయారు చేసిన 'సముద్ర ప్రతాప్' నౌకను కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ జలప్రవేశం చేయించారు. గోవా (ఉనీజీ) షిప్‌యార్డులో సోమవారం నాడు ఈ కార్యక్రమం జరిగింది. 114 మీటర్ల హైబ్రిడ్ పొల్యూషన్ కంట్రోల్ నౌకను ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా గోవా షిప్‌యార్ట్ లిమిటెడ్ నిర్మించింది. సముద్ర జలాల్లో కాలుష్యాన్ని, ముఖ్యంగా చమురు వ్యర్థాలను నిర్మూలించేందుకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం ఇందులో ఉంది. ఇందులో 60 శాతానికి పైగా స్వదేశీ పరికరాలను వినియోగించారు. మారిటైం సవాళ్లను ఎదుర్కొనే రీతిలో సముద్ర ప్రతాప్ యుద్ధ నౌకను తయారు చేసినట్టు రాజ్‌నాథ్ సింగ్ ఈ సందర్భంగా తెలిపారు. మారిటైం పొల్యూషన్, ఫైర్ ఫైటింగ్, సముద్ర, పర్యావరణ రక్షణతోపాటు కోస్తా తీర ప్రాంతాల్లో పెట్రోలింగ్ సైతం నిర్వహిస్తుందన్నారు. వాతావరణ మార్పులను ఎదుర్కొంటున్న తరుణంలో మెరైన్ బయోడైవర్సిటీని పరిరక్షించడం మన నైతిక బాధ్యత అని అన్నారు. భవిష్యత్తులో తయారు చేసే నౌకల్లో 90 శాతం స్వదేశీ సాంకేతికతను వాడేలా ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు.

## పరకామణిలో సంస్కరణలపై నివేదిక.. హైకోర్టు కీలక వ్యాఖ్యలు



**అమరావతి, (రాజధాని వార్తలు):** తిరుమల శ్రీవారి పరకామణిలో వెంటనే చేపట్టనున్న సంస్కరణల నివేదికను పరిశీలించిన ఉత్తర్వులు జారీ చేస్తామని ఏపీ హైకోర్టు స్పష్టం చేసింది. పరకామణిలో వెంటనే చేపట్టాల్సిన సంస్కరణలపై ఏపీ హైకోర్టుకు టీటీడీ సోమవారం నివేదిక అందజేసింది. ఈ సందర్భంగా ఏపీ హైకోర్టు పై విధంగా స్పందించింది. ఇక ఈ పరకామణి వ్యవహారంలో కేసుల నమోదు విషయంలో సుప్రీంకోర్టు తీర్పులను పరిశీలించి రావాలని సీఐడీ, ఏసీబీ డీజీలను హైకోర్టు ఆదేశించింది. శ్రీవారి పరకామణిలో హుండీ సీలింగ్, రవాణా, లెక్కింపు విషయంలో తక్షణం చేపట్టనున్న సంస్కరణలపై హైకోర్టుకు టీటీడీ నివేదిక అందజేసింది. ఈ కేసు విచారణను మంగళవారానికి వాయిదా వేసింది. వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుమల పరకామణిలో నగదు చోరీ వ్యవహారానికి సంబంధించిన వీడియోలు వైరల్ అయినాయి. ఈ వ్యవహారంపై కూటమి ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. అలాంటి వేళ.. ఈ కేసులో కీలకమైన టీటీడీ మాజీ ఎస్‌వీఓ అధికారి.. విచారణకు వస్తూ అనుమానాస్పద రీతిలో మరణించాడు. ఈ వ్యవహారంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇక పరకామణిలో సంస్కరణలు తీసుకు రావడం కోసం టీటీడీ పటిష్టమైన చర్యలు చేపట్టింది. అందుకు సంబంధించిన నివేదికను హైకోర్టుకు సమర్పించింది. దీనిపై హైకోర్టు పైవిధంగా స్పందించింది.

# రాజముద్రతో రైతులకు నూతన పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు



**కాకినాడ, (రాజధాని వార్తలు):** కాకినాడ జిల్లా, తాళ్ళరేవు మండలం చొల్లంగి గ్రామంలో నూతన సంవత్సరం కానుకగా క్యూఆర్ కోడ్‌తో కూడిన నూతన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ధూళిపూడి వెంకటరమణ అధ్యక్షతన జరిగింది, ఈ సందర్భంగా గౌరవ ప్రభుత్వ విప్ మరియు ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారమే రైతులకు రాజముద్రతో కొత్త పట్టాదారు పాసుపుస్తకాలను ప్రభుత్వం అందిస్తున్నదని తెలిపారు. గత ప్రభుత్వ తప్పిదాల వల్ల ఏర్పడ్డ భూ వివాదాలను సరిదిద్ది, రైతులకు భూమిపై పూర్తి భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. భూమే జీవనాధారమైన రైతులకు రెవెన్యూ సమస్యలు లేకుండా చేయడంపై ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ రద్దుతో ప్రజల్లో ఉన్న అభద్రత తొలగిందని, నేడు పాసుపుస్తకాల పంపిణీ ప్రతి ఇంట్లో ఆనందాన్ని తీసుకొస్తోందని తెలిపారు. భూ వివాదాల పరిష్కారాన్ని నిర్దిష్ట కాలపరిమితిలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లకు ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారని పేర్కొన్నారు. రెవెన్యూ శాఖ అధికారులు రైతుల సమస్యల పరిష్కారానికి చురుకుగా పనిచేయాలని సూచించారు. జి. వేమవరాం రెవెన్యూ సమస్యలను జేసీ గారి దృష్టికి తీసుకువెళ్లామని తెలిపారు. ఈ రోజు 2,000 మందికి పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తాహశిల్దార్ పితాని త్రినాధరావు, డిటి సూరిబాబు, టేకుమూడి లక్ష్మణరావు, పొన్నమండ రామలక్ష్మి, మందాల గంగసూర్యన్నారాయణ, బూరిబాబు, కొప్పిశెట్టి బాబి, ఊమామహేశ్వరి, వాడ్రేవు వీరబాబు, కట్టా త్రిమూర్తులు, బాబూరావు, గంగబాబు, దంగేటి అవినాష్, సత్తిబాబు, వినోద్, కాశీ, తదితరులు పాల్గొన్నారు.

# శర్వా 'సంక్రాంతి' మూవీ.. సాలిడ్ డీల్ ఫిక్స్ అయిందా?



టాలీవుడ్ చార్మింగ్ స్టార్ శర్వానంద్.. ఇప్పుడు నారీ నారీ నడుమ మురారి మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్న విషయం తెలిసిందే. కంప్లీట్ కామెడీ అండ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా రూపొందుతున్న ఆ సినిమా.. సంక్రాంతికి కానుకగా థియేటర్స్‌లో రిలీజ్ అవ్వనుంది. జనవరి 14వ తేదీన గ్రాండ్‌గా విడుదల కానుంది. అయితే ఇప్పటికే సినిమాపై ఆడియన్స్‌లో మంచి అంచనాలు ఉన్నాయి. కచ్చితంగా కామెడీతో సినిమా క్లిక్ అవుతుందని అంతా ఆశిస్తున్నారు. ముఖ్యంగా శర్వానంద్ కు సంక్రాంతి పండుగ ఇప్పటికే రెండు సార్లు కలిసొచ్చింది. రన్ రాజా రన్, శతమానం భవతి సినిమాలు కూడా పొంగల్‌కే వచ్చి మంచి హిట్స్‌గా నిలిచాయి. దీంతో ఇప్పుడు నారీ నారీ నడుమ మురారికి కూడా సంక్రాంతి సెంటిమెంట్ రిపీట్ అవుతుందని అంతా అంచనా వేస్తున్నారు. అయితే రిలీజ్‌కు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు మేకర్స్. అందులో భాగంగా సినిమా నాన్ థియేట్రికల్ రైట్స్‌ను రీసెంట్‌గా అమ్మేశారని వార్తలు వస్తున్నాయి. సాలిడ్ అమౌంట్‌తో డీల్స్ ఫిక్స్ చేసుకున్నారని వినికిడి. ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ అమెజాన్ ప్రైమ్ వీడియో.. శర్వానంద్ మూవీ డిజిటల్ రైట్స్‌కు గాను రూ. 17 కోట్లు చెల్లించిందని వినికిడి. ఆ తర్వాత శాటిలైట్ హక్కుల కోసం జీ తెలుగు రూ. 3 కోట్లు చెల్లించిందని సమాచారం. ఆడియో రైట్స్ కు రూ. 2.50 కోట్లు వచ్చాయని తెలుస్తోంది. దీంతో నాన్ థియేట్రికల్ రైట్స్ ద్వారా మేకర్స్ రూ. 22.5 కోట్లు అందుకున్నారట. అయితే నారీ నారీ నడుమ మురారి మూవీకి పాజిటివ్ టాక్ వస్తే.. బాక్సాఫీస్ వద్ద వసూళ్ల వర్షం కురుస్తుంది. సంక్రాంతి సీజన్ కాబట్టి.. సినిమా క్లిక్ అయితే మంచి లాభాలు అందుకోనున్నారు మేకర్స్. ఎందుకంటే టాక్‌తో సంబంధం లేకుండా పొంగల్ సీజన్ లో వసూళ్లు వస్తాయి. అలాంటిది సినిమా హిట్ అయితే ఇంకా చెప్పనక్కర్లేదు. ఇక సినిమా విషయానికొస్తే.. రామ్ అబ్బరాజు దర్శకత్వం వహిస్తుండగా, ఏకే ఎంటర్టైన్మెంట్స్, అడ్వెంచర్స్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్స్ పై అనిల్ సుంకర, రామబ్రహ్మం సుంకర నిర్మిస్తున్నారు. విశాల్ చంద్ర సినిమాకు మ్యూజిక్ అందించారు. శర్వానంద్ సరసన సంయుక్త మీనన్, సాక్షి వైద్య హీరోయిన్లుగా నటించారు. వీరితో పాటు సత్య, వెన్నెల కిశోర్, నరేష్, సునీల్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. అయితే ఒకే ఆఫీసులో తాను పెళ్లి చేసుకోబోయే అమ్మాయికి, తన ఎక్స్ లవర్‌కు మధ్య నలిగే ఓ యువకుడు.. అదే శర్వానంద్ కథే నారీ నారీ నడుమ మురారి సినిమాగా తెలుస్తోంది. మరి మూవీ ఎలా ఉంటుందో.. ఎలాంటి హిట్ అవుతుందో వేచి చూడాలి.

# రవితేజకు జరిగినట్లే బాలయ్యకు



పెద్ద బడ్జెట్లో సినిమాలకు శ్రీకారం చుట్టడం.. మధ్యలో ఆర్థిక సమస్యలు వచ్చి ఆగిపోవడం ఎప్పట్నుంచో చూస్తున్నాం. అలాగే ఒక సినిమాకు అన్నీ సిద్ధం చేసుకున్నాక.. బడ్జెట్ పరంగా వర్కవుట్ కాదేమో అని ముందే వెనక్కి తగ్గిన సందర్భాలూ చాలానే ఉన్నాయి. టాలీవుడ్ స్టార్ డైరెక్టర్లలో ఒకడైన గోపీచంద్ మలినేనికి ఇప్పటికే ఇలాంటి అనుభవం ఒకటి ఉంది. రవితేజతో 'క్రాక్' లాంటి బ్లాక్‌బస్టర్ మూవీ తీశాక.. ఈ కలయికలో మరో సినిమాకు మైత్రీ మూవీ మేకర్స్ రంగం సిద్ధం చేసింది కొన్నేళ్ల ముందు. ఈ చిత్రానికి అనౌన్స్‌మెంట్ కూడా అయింది. కాస్ట్ అండ్ క్రూ కూడా కన్ఫమ్ అయింది. ఐతే ఇక షూట్ మొదలు అనుకుంటుండగా.. ఈ చిత్రానికి బ్రేక్ పడింది. అప్పుడే డిజిటల్ రైట్స్ మార్కెట్ తగ్గుముఖం పడుతుండడంతో.. అనుకున్న బడ్జెట్లో సినిమా తీసి వర్కవుట్ చేయడం కష్టమని భావించి ఈ సినిమాను ఆపేశారు. తర్వాత రవితేజ వేరే సినిమాకు వెళ్లిపోయాడు. గోపీచంద్ కొంచెం బ్రేక్ తీసుకుని.. ఆ తర్వాత ఇదే కథను బాలీవుడ్లో సన్నీ డియోల్‌తో చేశాడు. ఆ చిత్రమే.. జాట్. ఆ సినిమాకు ఓ మోస్తరు ఫలితమే వచ్చింది. కట్ చేస్తే గోపీచంద్.. బాలయ్యతో చేయాల్సిన రెండో సినిమాకు కూడా ఇలాగే బ్రేక్ పడ్డట్లు తెలుస్తోంది. వీరి కలయికలో వచ్చిన తొలి చిత్రం 'వీరసింహారెడ్డి' సూపర్ హిట్ అయిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఒక చారిత్రక కథతో తమ రెండో సినిమా చేయాలనుకున్నారు. 'అఖండ-2' రిలీజ్‌కు ముందే ఈ సినిమా ప్రారంభోత్సవం జరుపుకుంది. బాలయ్య ఇందులో ద్విపాత్రాభినయం చేయాల్సింది.

అందులో ఒకటి రాజు పాత్ర. కానీ 'అఖండ- 2'కు వచ్చిన ఫలితం చూశాక, వేరే కారణాల వల్ల ముందు అనుకున్న కథను వర్కవుట్ చేయడం కష్టమని నిర్మాతలు ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం డిజిటల్ మార్కెట్ మరింతగా దెబ్బ తినగా. నిర్మాతలు ఆశిస్తున్న రేట్లకు దగ్గర్లోకి కూడా ఓటీటీ సంస్థలు రావట్లేదు. 'అఖండ-2'తో జాక్ పాట్ కొట్టామనుకున్న నిర్మాతలు చివరికి.. రిలీజ్ డేట్ మారడం, సినిమా అంచనాలకు తగ్గట్లు ఆడకపోవడం వల్ల నష్టాల పాలైన పరిస్థితి కనిపిస్తోంది. ఈ పరిస్థితుల్లో బాలయ్య కొత్త సినిమా మీద మరీ ఎక్కువ బడ్జెట్ పెట్టడం రిస్క్ అని భావించి ముందు అనుకున్న భారీ కథను పక్కన పెట్టి.. కొత్తగా ఒక మాస్ మసాలా కథ మీద పని చేస్తున్నారట. ఈ కథ ఓకే అయ్యాక సినిమా సెట్స్ మీదికి వెళ్తుంది.

# ప్రభాస్ కోసం సందీప్‌రెడ్డి వంగ..మరి చిరు కోసం..?



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న లేటెస్ట్ హారర్ కామెడీ యాక్షన్ థ్రిల్లర్ 'ది రాజాసాబ్'. మారుతి డైరెక్ట్ చేస్తున్న ఈ భారీ మూవీని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తోంది. ప్రభాస్ తొలి సారి కామెడీ హారర్ జానర్‌ని ట్రై చేస్తున్న ఈ మూవీలో క్రేజీ భామలు మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ హీరోయిన్‌లుగా నటిస్తున్నారు. జనవరి 9న భారీ స్థాయిలో ఐదు భాషల్లో రిలీజ్ కాబోతోంది. దీనికి సంబంధించిన ఏర్పాట్లు చకచక జరిగిపోతున్నాయి. ప్రమోషన్స్ కూడా ఊపందుకోవడంతో 'ది రాజాసాబ్' వైరల్ అవుతోంది. ంశ్రీబనీ ఖీవజీట - కోలీవుడ్ స్టార్స్ బిగ్ స్ట్రగుల్స్ బన్నీకి వరంగా మారాయా? ఓటీటీ రైట్స్, థియేట్రికల్ బిజినెస్ పరంగా ఇప్పటికే హాట్ టాపిక్‌గా మారిన 'ది రాజాసాబ్' ప్రమోషన్స్ పరంగానూ ట్రెండ్ కావాలని మేకర్స్ విభిన్నంగా ప్రమోషన్స్‌ని ప్లాన్ చేస్తున్నారని తెలిసింది. ఈ మూవీ ప్రచార కార్యక్రమాల్ని ముందుండి నడిపిస్తున్న ప్రభాస్ పాన్ ఇండియా వైడ్‌గా 'ది రాజాసాబ్'ని వైరల్ చేయడం కోసం కొత్త ప్లాన్ వేసినట్టుగా ఇటీవల ప్రచారం కావడం, ఇందుకోసం క్రేజీ డైరెక్టర్ సందీప్‌రెడ్డి వంగని రంగంలోకి దించేస్తున్నాడని, ప్రత్యేకంగా తనతో ఇంటర్వ్యూ ప్లాన్ చేశాడని వార్తలు వినిపిస్తున్న విషయం తెలిసిందే. ప్రభాస్‌తో పాటు ముగ్గురు హీరోయిన్‌లు మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధికుమార్ ఈ ప్రత్యేక ఇంటర్వ్యూలో పాల్గొంటారట. వీరందరితో కలిసి సందీప్ రెడ్డి వంగ తనదైన శైలిలో ఇంటర్వ్యూ చేయబోతున్నాడని, ఇందులో స్పిరిట్‌కు సంబంధించిన విషయాలు కూడా చర్చకు వస్తాయని చెబుతున్నారు. ప్రభాస్ నటించిన తొలి కామెడీ హారర్ థ్రిల్లర్ కావడం, సంజయ్‌దత్, బోమన్ ఇరానీ వంటి దిగ్గజాలు నటించడంతో సందీప్ ప్రశ్నలు మరింత ఆసక్తిగా, ఫన్నీగా సాగనున్నాయని ప్రచారం జరుగుతోంది. అయితే 'ది రాజాసాబ్' కోసం సందీప్‌రెడ్డి వంగాని రంగంలోకి దించుతున్నట్టే మెగాస్టార్ 'మన శంకరవరప్రసాద్ గారు' కోసం మరో స్టార్ రంగలోకి దిగుతున్నాడని వార్తలు వినిపిస్తున్నాయి. ంశ్రీబనీ ఖీవజీట - మహేష్ చాలా డేంజరస్.. మూడు సినిమాలు చేసి తప్పు చేశా తనే గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్. అనిల్ రావిపూడి డైరెక్షన్‌లో ఈ మూవీని షైన్ క్రియేషన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై సాహు గారపాటి, హరీష్ పెద్దితో కలిసి మెగా డాటర్ సుష్మిత నిర్మించింది. అనౌన్స్‌మెంట్ వీడియో నుంచే అంచనాల్ని పెంచేసిన ఈ మూవీ జనవరి 12న ప్రేక్షకుల ముందుకొస్తోంది. ఇప్పటికే ప్రమోషన్స్‌ని అనిల్ రావిపూడి, సుష్మిత అండ్ కో హోరెత్తిస్తున్నారు. ఓవర్సీస్ ఫ్యాన్స్ కోసం ప్రత్యేకంగా వీడియో కాల్ సెషన్‌ని నిర్వహించిన టీమ్ దీనికి సంబంధించిన వీడియోని త్వరలో రిలీజ్ చేయబోతోంది. ఇదే తరహాలో చిరంజీవి, దర్శకుడు అనిల్ రావిపూడిలతో గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ ప్రత్యేక చిట్ చాట్‌ని ఏర్పాటు చేస్తున్నారని జోరుగా వార్తలు వినిపిస్తున్నాయి.సుష్మిత ఈ ప్రాజెక్ట్‌కి ప్రొడ్యూసర్‌గా వ్యవహరించడం, మెగాస్టార్ నటించడం వంటి కారణాలతో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్‌ని ప్రత్యేకంగా ప్రమోషన్స్‌కి రంగంలోకి దించేస్తున్నారని ఇండస్ట్రీ వర్గాల్లో వినిపిస్తోంది. అదే నిజమైతే తండ్రి కొడుకులు కలిసి చేసే రచ్చ ఏ స్థాయిలో ఉంటుందో అని ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ ప్రత్యేక ఇంటర్వ్యూలో 'మన శంకరవరప్రసాద్ గారు' విషయాలే మాట్లాడతారా? లేక చరణ్ 'పెద్ది' విశేషాలు కూడా చర్చకు వస్తాయా? అన్నది వేచి చూడాల్సిందే.

# కోలీవుడ్ స్టార్స్ బిగ్ స్ట్రగుల్స్ బన్నీకి వరంగా మారాయా?



కోలీవుడ్ ఇండస్ట్రీలో స్టార్స్‌గా బాక్సాఫీస్ వద్ద అత్యంత ప్రభావాన్ని చూపించిన స్టార్స్ రజనీకాంత్, దళపతి విజయ్, తల అజిత్, వెర్సటైల్ హీరో సూర్య. వీళ్లలో రజనీకాంత్, విజయ్, అజిత్, సూర్య వంటి స్టార్లు బాక్సాఫీస్ వద్ద వంద నుంచి రూ. 500 కోట్ల వరకు పుల్ చేయగలరు. అయితే రజనీకాంత్ ఇతర హీరోలతో కలిసి తన ఏజ్‌కు తగ్గ పాత్రలు, కథల్ని ఎంచుకుంటుండటంతో బాక్సాఫీస్ వద్ద యూత్‌ఫుల్ క్రేజీ కమర్షియల్ సినిమాలతో ప్రభావాన్ని చూపించే బాధ్యత విజయ్, అజిత్, సూర్యలపై పడింది. ఇదే సమయంలో కోలీవుడ్ ఇండస్ట్రీకి దళపతి షాక్ ఇచ్చాడు. రాజకీయాల్లోకి ప్రవేశిస్తున్న నేపథ్యంలో సినిమాలకు గుడ్ బై చెబుతుండటంతో కోలీవుడ్ భారీ లోటుని ఎదుర్కోబోతోంది. భారీ బడ్జెట్ సినిమాలకు గత కొంత కాలంగా విజయ్ కేరాఫ్ అడ్రస్‌గా నిలిచాడు. దర్శకులు కూడా విజయ్ కోసం సరికొత్త కథలని వండి వారిస్తూ బాక్సాఫీస్ వద్ద భారీ స్థాయిలో సందడి చేశారు. అయితే ఇప్పుడు విజయ్ 'జన నాయకుడు'తో సినిమాలకు గుడ్ బై చెబుతుండటంతో స్టార్ డైరెక్టర్లు, ప్రొడ్యూసర్లు ఇతర భాషల స్టార్ల వైపు చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. సీనియర్ స్టార్‌గా రజనీ తన మార్కుని చూపిస్తున్నా విజయ్ తరహాలో మాత్రం ప్రభావితం చేసే స్టార్ కోలీవుడ్‌లో కనిపించడం లేదు. ంశ్రీబనీ ఖీవజీట - మహేష్ చాలా డేంజరస్.. మూడు సినిమాలు చేసి తప్పు చేశా ఆ లోటుని అజిత్ భర్తీ చేస్తాడా అంటే అది జరిగేలా కనిపించడం లేదు. విజయ్ తరహాలో తమిళ, తెలుగు భాషల్లో అజిత్ బాక్సాఫీస్‌ని, ప్రేక్షకుల్ని ప్రభావితం చేయలేదన్నది అందరికి తెలిసిందే. విజయ్‌కి తమిళ ప్రేక్షకులతో పాటు తెలుగు ప్రేక్షకుల్లోనూ మంచి క్రేజ్ ఉంది. అజిత్‌కు తమిళ ప్రేక్షకుల్లో ఉన్న క్రేజ్ తెలుగులో యాభై శాతం కూడా లేకపోవడం గమనార్హం. అంతే కాకుండా అజిత్ స్టార్‌డమ్, భారీ సినిమాల వెంట పరుగెత్తడం లేదు. తన ప్యాషన్‌కు తగ్గట్టుగా కార్ రేసింగ్‌లకు ప్రాధాన్యత నిస్తున్నాడు. ఇదే ఇప్పుడు కోలీవుడ్‌కు ప్రధాన సమస్యగా మారబోతోంది. అజిత్ కంటే సూర్యకు తమిళతో పాటు తెలుగు ప్రేక్షకుల్లో మంచి క్రేజ్ ఉంది. ంశ్రీబనీ ఖీవజీట - ఈ వారం కొత్త రిలీజులివే! అయితే గత కొంత కాలంగా భారీ సినిమాలతో ఆకట్టుకోవాలని సూర్య చేస్తున్న ప్రయత్నాలేవీ ఫలించడం లేదు. వరుస ఫ్లాపులతో సతమతమవుతున్న సూర్య ప్రస్తుతం పక్కా తమిళ నేటివిటీతో కరుప్పు పేరుతో ఓ పాన్ ఇండియా మూవీ చేస్తున్నాడు. ఇది సక్సెస్ అయితే గానీ సూర్య భవితవ్యం ఏంటో తెలియదు. సూర్య తరువాత వార్తల్లో నిలుస్తున్న హీరో ధనుష్. మంచి హీరోగా, నటుడిగా పేరున్నా పాన్ ఇండియా సినిమాలతో రూ. 300 కోట్ల వసూళ్లని పుల్ చేయగల సత్తా తనకు లేదు. ఇంకా టైమ్ పడుతుంది. ఈ నేపథ్యంలోనే కోలీవుడ్ స్టార్ ప్రొడ్యూసర్ల చూపు టాలీవుడ్ స్టార్స్‌పై పడుతోంది. ఈ విషయంలో ముందు వరుసలో నిలుస్తున్న హీరో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్. దీనికి నిదర్శనమే కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీ, స్టార్ ప్రొడక్షన్ కంపనీ సన్ పిక్చర్స్ కోలీవుడ్ స్టార్లని పక్కన పెట్టి బన్నీతో భారీ పాన్ ఇండియా మూవీకి శ్రీకారం చుట్టడం. 'పుష్ప', పుష్ప 2 సినిమాల తరువాత తమిళ మార్కెట్‌లోనూ బలమైన వసూళ్లని రాబట్టడంతో ఇప్పుడు కోలీవుడ్ దర్శకుల చూపు బన్నీపై పడుతోంది. అట్లీ, లోకేష్ కనగరాజ్, నెల్సన్ దిలీప్‌కుమార్ వరుసగా అల్లు అర్జున్‌తో కలిసి భారీ పాన్ ఇండియా సినిమాలకు శ్రీకారం చుట్టడానికి రెడీ అవుతున్నారు. టాలీవుడ్ స్టార్ హీరో ఇప్పుడు కోలీవుడ్ స్టార్ డైరెక్టర్లకు ఫస్ట్ ప్రియారిటీగా మారడం చర్చనీయాంశంగా మారుతోంది. బన్నీ ఎంట్రీతో కోలీవుడ్ ఇండస్ట్రీలో విప్లవాత్మక మార్పులు రావడం ఖాయమని, కోలీవుడ్ స్టార్స్ బిగ్ స్ట్రగుల్స్ బన్నీకి వరంగా మారిందనే సంకేతాలు వినిపిస్తున్నాయి.

# బొండపల్లి మండలంలో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ

## - రైతుల భూ హక్కులకు పూర్తి భరోసా - జాయింట్ ఎల్పీఎం, ఈ-కేవైసీ, బయోమెట్రిక్ ధృవీకరణ ద్వారా వ్యవస్థను మరింత పారదర్శకంగా మారుస్తాం : మంత్రి కొండపల్లి శ్రీనివాస్ - పారదర్శకంగా, లోపాల సవరణతో పంపిణీ : జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి





**బొండపల్లి/ గజపతినగరం, (రాజధాని వార్తలు):** రీసర్వే పూర్తయిన గ్రామాలలో రైతులకు ప్రభుత్వ రాజముద్రతో కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో అమలు చేస్తోందని రాష్ట్ర చిన్న సూక్ష్మ మధ్యతరగతి పరిశ్రమలు, ఎన్ఆర్ఐ సాధికారత శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. శనివారం బొండపల్లి మండలం మరువాడ గ్రామంలో నిర్వహించిన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, రైతుల భూ హక్కులు స్పష్టంగా నమోదై, భవిష్యత్‌లో ఎలాంటి వివాదాలకు తావులేకుండా ఉండేలా ఈ విధానం రూపకల్పన చేశామన్నారు. రైతులు తమ భూమి వివరాలను సులభంగా తెలుసుకునే విధంగా క్యూ ఆర్ కోడ్ కలిగిన ఆధునిక పాస్ పుస్తకాలు ప్రభుత్వ రాజముద్రతో అందిస్తున్నామని చెప్పారు. భూ రికార్డులలో ఏవైనా లోపాలు ఉన్నట్లయితే, వాటిని రిజెక్ట్ చేయకుండా సరిదిద్దుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు. జాయింట్ ఎల్పీఎం, ఈ-కేవైసీ, బయోమెట్రిక్ ధృవీకరణ ద్వారా వ్యవస్థను మరింత పారదర్శకంగా మార్చామని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఎస్. రాం సుందర్ రెడ్డి మాట్లాడుతూ భూములు రీ సర్వే పూర్తయిన గ్రామాలకు సంబంధించి పారదర్శకంగా, లోపాల సవరణతో పట్టాదార్ పాస్ పుస్తకాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా రీసర్వే పూర్తయిన గ్రామాలలో రోజువారీ లక్ష్యానికి అనుగుణంగా పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. గ్రామసభల ద్వారా ప్రజాప్రతినిధులను భాగస్వాములుగా చేసుకుని పంపిణీ జరుగుతోందన్నారు. రైతుల నుంచి వచ్చిన అభ్యంతరాలు, మ్యూటేషన్ సమస్యలు, సరిహద్దు వివాదాలను సత్వర పరిష్కారానికి ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. ఎలాంటి అవకతవకలు చోటు చేసుకోకుండా పర్యవేక్షణ పెంచామని, తప్పుడు సమాచారంతో పాస్ పుస్తకాలు పొందే ప్రయత్నాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రైతులు తమ సమస్యలను సంబంధిత రెవెన్యూ అధికారులను లేదా మండల స్థాయి కార్యాలయాలను సంప్రదిం చాలని కలెక్టర్ సూచించారు. గ్రామ సభలో భాగంగా పలువురు రైతులకు మంత్రివర్యులు కలెక్టర్ చేతుల మీదుగా పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి డి.కీర్తి, ఏఎంసీ చైర్మన్ పి.వి.గోపాల రాజు, ఎంపీపీ చల్లమనాయుడు, బొండపల్లి మండల తహసీల్దార్ డోల రాజేశ్వరరావు, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు రాపాక అచ్చం నాయుడు, టిడిపి నాయకులు ఈదుబిల్లి కృష్ణ, సర్పంచులు డి పార్వతి, బి రాము, శ్రీనివాస్, తదితర ప్రజాప్రతినిధులు, రెవెన్యూ అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పోస్ట్ ఆఫీస్ ఎస్.ఎస్.ఏ అండ్ టి.డి మహోత్సవ్ ను విజయవంతం చేయండి

## - సబ్ డివిజన్ పోస్టల్ ఇన్స్పెక్టర్ బొద్దల ఉపేంద్ర





**గజపతినగరం, (రాజధాని వార్తలు):** పోస్ట్ ఆఫీసు సుకన్య సమృద్ధి యోజన మరియు టైం డిపాజిట్ పథకాలను గ్రామ స్థాయిలో విస్తృతంగా ప్రచారం చేయాలని సబ్ డివిజన్ పోస్టల్ ఇన్స్పెక్టర్ బి.ఉపేంద్ర అన్నారు. శనివారం ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ 10 సంవత్సరాలలోపు వయస్సు గల ఆడపిల్లలకు సుకన్య సమృద్ధి యోజన ఖాతా తెరిచే విధంగా సిబ్బంది కృషి చేయాలని కోరారు.

ఎస్ఎస్ఏ పథకం ద్వారా ప్రతి సంవత్సరం కనీసం వెయ్యి రూపాయల నుంచి గరిష్టంగా 1,50,000 వరకు పోస్టల్ ఖాతాను తెరువవచ్చునని ఇన్స్పెక్టర్ ఉపేంద్ర తెలియజేశారు. ఎస్ఎస్ఏ పథకం ద్వారా వార్షిక సంవత్సరానికి 8.2 వడ్డీ శాతం పొందవచ్చునని ఆయన చెప్పారు. ఎస్ఎస్ఏ పథకం గ్రామ స్థాయిలో విస్తృతంగా ప్రాచుర్యం పొందే దానికై అంగన్వాడి కేంద్రం నుంచి ప్రైమరీ పాఠశాలల వరకు వివరాలు సేకరించాలని సిబ్బందికి సూచనలు చేశారు. ఆంధ్ర ప్రదేశ్ సర్కిల్ ఆఫీసు వారి ఆదేశానుసారం ఈ నెల ఒకటో తేదీ నుంచి 10వ తేదీ వరకు సుకన్య మహోత్సవ్ మరియు టీడీ సంకల్ప్ మేళా ను నిర్వహిస్తున్నట్లు ఉపేంద్ర తెలిపారు. సబ్ డివిజన్ పరిధిలో గల సిబ్బంది దీనిపై గ్రామీణ స్థాయిలో ప్రత్యేకంగా అవగాహన కల్పించాలని ఆయన కోరారు. సంక్రాంతి పండుగ సందర్భంగా సొంత గ్రామాలకు వస్తున్న ప్రతి చిన్నారికి అకౌంట్ తెరవాలనే లక్ష్యంతో జనవరి నెల ఒకటవ తేదీ నుంచి 10వ తేదీ వరకు ఈ ఉత్సవ్ ను నిర్వహిస్తున్నట్లు పోస్టల్ ఇన్స్పెక్టర్ ఉపేంద్ర విలేక రులకు తెలియజేశారు.

# విజయవంతమైన అభ్యుదయ సైకిల్ యాత్ర : సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.ఏ.వి రమణ






**గజపతినగరం, (రాజధాని వార్తలు):** జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ సూచనల మేరకు సర్కిల్ పరిధిలో గల శారద నగర్‌లో గల సాయి సిద్ధార్థ కళాశాల నుంచి ప్రారంభమైన అభ్యుదయ సైకిల్ యాత్ర గజపతినగరం ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు, తిరిగి ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి సాయి సిద్ధార్థ కళాశాల వరకు జరిగిందని సర్కిల్ ఇన్స్పెక్టర్ జిఏవి రమణ విలేకరులకు తెలియజేశారు. గణేష్ కోవెల వద్ద గల నాలుగు రోడ్ల కూడలి వద్ద విద్యార్థులు, పోలీస్ సిబ్బంది "డ్రగ్స్ వద్దు బ్రో", "సే నో టు డ్రగ్స్", "పోరాడుదాం పోరాడుదాం డ్రగ్స్ కి వ్యతిరేకంగా పోరాడుదాం", నిర్మూలిద్దాం నిర్మూలిద్దాం డ్రగ్స్ నిర్మూలిద్దాం" అనే నినాదాలతో నగరం హోరెత్తిపోయింది. రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత, డి.ఐ.జి గోపీనాథ్ జట్టి ఈ అభ్యుదయ యాత్రను పాయకరావుపేటలో ప్రారంభించారు. పాయకరావుపేట నుంచి ప్రారంభమైన ఈ యాత్ర 1000 కిలోమీటర్లు కొనసాగి నేటితో శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో ముగిసిందని, విజయనగరం జిల్లాలో 15 రోజులపాటు సాగిందని గజపతినగరం సర్కిల్ ఇన్స్పెక్టర్ జిఏవి రమణ విలేకరులకు తెలియజేశారు. ఈ అభ్యుదయ యాత్రలో 150 మంది సాయి సిద్ధార్థ కళాశాల విద్యార్థులు, గజపతినగరం ఎస్సై కె.కిరణ్ కుమార్ నాయుడు, బొండపల్లి ఎస్సై యు.మహేష్, ఆంధ్ర ఎస్సై సీతారాం, బూర్జివలస ఎస్సై రాజేష్, సర్కిల్ పరిధిలో గల ఐదు పోలీస్ స్టేషన్ల సిబ్బంది సుమారు 50 మంది వరకు పాల్గొనడం జరిగిందని సీ.ఐ జీఏవి రమణ చెప్పారు. అదేవిధంగా ఈ అభ్యుదయ యాత్రలో ఏఎంసీ చైర్మన్ పి.వి.గోపాలరాజు, వైకుంఠం ప్రదీప్ కుమార్, చిరంజీవి రాజు, డి.వెంకటరమణ, పెద్ద సంఖ్యలో యువత పాల్గొన్నారు.

# రెవెన్యూ సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టండి : జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి




**విజయనగరం, (రాజధాని వార్తలు):** జిల్లాలో పెండింగ్‌లో ఉన్న వివిధ రెవెన్యూ సమస్యలు మరియు ప్రజల ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక క్యాంప్ కార్యాలయంలో రెవెన్యూ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. రెవెన్యూ డివిజన్ల వారీగా సమస్యలపై సమీక్షించారు. వివిధ రెవెన్యూ సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, వాటిని పరిష్కరించడంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఇనాం భూములు, ఎస్టేట్ భూములు, పట్టాదారు పాసుపుస్తకాలు జారీ, వెబ్ ల్యాండ్ సమస్యలు, జాయింట్ ఎల్పీఎంలు, రీ సర్వే సమస్యలు, భూమి మ్యుటేషన్ సంబంధిత సమస్యలు మరియు భూ రికార్డుల్లోని తప్పుల సవరణ వంటి అంశాల్లో సామాన్యులకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదని కలెక్టర్ సూచించారు.

అందుబాటులో ఉన్న వివిధ రకాల మాస్టర్ రికార్డులను ఆన్లైన్ చేయాలని ఆదేశించారు. ప్రజల భూ హక్కుల రక్షణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్.సేధు మాధవన్, జిల్లా రెవెన్యూ అధికారి ఇ.మురళి, ఆర్డీవోలు డి.కీర్తి, సత్యవాణి, మోహనరావు, ఇతర రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# కాకినాడ నగరంలో టిడ్కో గృహ సముదాయాల సమస్యల పరిష్కారానికి దశలవారీ చర్యలు

## - ఇన్‌చార్జి కమిషనర్ ఎన్.వి.వి.సత్యనారాయణ



**కాకినాడ, (రాజధాని వార్తలు):** కాకినాడ నగరంలోని టిడ్కో గృహ సము దాయాల వద్ద ఉన్న మౌలిక సదుపాయాల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి దశలవారీగా చర్యలు చేపడతామని ఇన్‌చార్జి కమిషనర్ ఎన్.వి.వి.సత్యనారాయణ తెలిపారు. ఆయన నగరంలోని దుమ్ములపేట ప్రాంతంలో డ్రైనేజ్ సమస్యను పరిశీలించారు. పర్లవపేట ప్రాంతాల్లోని టిడ్కో గృహ సముదాయాలను సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు తుమ్మల రమేష్, అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా మెయిన్ డ్రైనేజ్‌కు సరైన ఔట్‌లెట్ లేకపోవడంతో మురికి నీరు బయటకు వెళ్లే అవకాశం లేక గృహ సముదాయాల మధ్యనున్న ఖాళీ ప్రదేశంలోనే నిల్వ అవుతోందని, దీంతో అపరిశుభ్ర వాతావరణం నెలకొంటోందని వివరించారు. ఈ పరిస్థితిని స్వయంగా పరిశీలించిన కమిషనర్‌కు, వీధిలైట్లు సరిగా వెలగడం లేదన్న సమస్యను కూడా నివాసితులు తెలియజేశారు. ఇన్‌చార్జి కమిషనర్ మాట్లాడుతూ, టిడ్కో గృహ సముదాయాల వద్ద ప్రధానంగా నాలుగు సమస్యలను గుర్తించామని చెప్పారు. డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడం వల్ల మురికి నీరు పారే వీలు లేకపోతున్న విషయంపై తక్షణ చర్యలు తీసుకుంటామని, దీనికి సంబంధించి ఏఈకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. అలాగే వీధిలైట్ల సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కాలువలపై ఆక్రమణలను కూడా గుర్తించామని, వాటిని తొలగించాలని అధికారులకు సూచించినట్లు వెల్లడించారు. నగరాన్ని అభివృద్ధి – సుందరీకరణ దిశగా తీర్చిదిద్దడంలో ప్రజల సహకారం కూడా ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. ఈ పర్యటన అనంతరం రాజీవ్ గృహకల్ప సముదాయం వద్ద ఉన్న అన్న క్యాంటీన్‌ను కమిషనర్ సందర్శించారు. అక్కడ వాష్ బేసిన్ వద్ద కుళాయి సరిగా లేకపోవడాన్ని గుర్తించి, తక్షణమే కొత్త కుళాయి అమర్చాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృధ్వీచరణ్, ఈఈ కనకారావు, శానిటేషన్ ఇన్స్పెక్టర్ రాధాకృష్ణ, వాటర్ వర్క్స్ అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రి బాయి పూలె భారతదేశ మహిళా శక్తి



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు నగరంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు రాష్ట్ర బీసీ సాధికారిక ముదిరాజ్ కన్వీనర్ పి యల్ రావు ఆధ్వర్యంలో జయంతి వేడుకలు జరిగాయి. పియల్ రావు మాట్లాడుతూ సంఘ సంస్కర్త సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా ఆమె స్మృతికి ఘన నివాళులు అర్పిస్తున్నాను. సావిత్రిబాయి పూలే మన దేశ మొట్టమొదటి మహిళా టీచర్. స్త్రీ విద్య, హక్కుల సాధన కోసం జీవితాంతం కృషి చేశారు. ఉపాధ్యాయ వృత్తిని సమాజ మార్పునకు శక్తివంతమైన సాధనంగా భావించారు. సామాజిక వ్యతిరేకత, అవమానాలు ఎదురైనా బాలికల విద్య కోసం ధైర్యంగా ముందుకు సాగారు. నేటి మహిళా ఉపాధ్యాయులకు ఆమె మార్గదర్శి. భారతదేశ ప్రధాని ఇందిరా గాంధి, దేశంలోనే కీలకమైన ఆర్థిక శాఖను నిర్వహిస్తున్న నిర్మల సీతారామన్ లాంటి ఆమె ఆదర్శం తోటే విద్యావంతులై భారతదేశంలో అగ్రగామి దేశంగా ముందుకు నడుపుతున్నారు. నేటి బాలికలంతా విద్యను అభ్యసించి దేశ పురోగతికి దోహదపడాలని ఆమె యొక్క ఆకాంక్ష. సావిత్రిబాయి పూలే ఆశయ సాధన కోసం కృషి చేయడమే ఆమెకు మనం అర్పించే నిజమైన నివాళి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు మేనిఫెస్టోలో పొందుపరిచిన బీసీలకు రక్షణ చట్టం తీసుకొచ్చారని హామీ ఇచ్చి.. ఈనాటి సావిత్రిబాయి పూలే జయంతి రోజున అమలుపరిచిన కూటమి ప్రభుత్వానికి రాష్ట్రంలో ఉండే బీసీలందరి తరపున ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి కూటమి కూటమి నేతలకు వాదాలు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియపరుచుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో బూదాటి రాధాయ్య, మాజీ ఎంఎల్సి, పోలిశెట్టి, ధర్మవరపు సుబ్బారావు, పనబాక భూలక్ష్మి, శ్రీదేవి, కపిర రేవతి, వరికుంట్ల సురేష్ బాబు (రాజా), నన్నే సాహెబ్, రసూల్, ఊరందూరు సురేంద్రబాబు, దోర్నాల హరిబాబు, ఉప్పు భాస్కర్, దర్శి హరికృష్ణ, ఆసం సురేష్, ఈదర శ్రీనివాసులు, బాబు గౌడు, గోవిందరాజులు, ఖజానా బ్రహ్మయ్య, రమేష్ బాబు, నాగేశ్వరరావు, కోటేశ్వరరావు గౌడ్, బీరగుంట సీనయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు




**మంచిర్యాల, (రాజధాని వార్తలు):** దేశవ్యాప్తంగా సావిత్రి పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. మహాత్మా గాంధీ జ్యోతి పూలే సతీమణిగానే కాకుండా మహిళా సాధికారతకు నిలువెత్తు రూపంగా ఆమె గుర్తింపు పొందారు. పూలే జయంతిని పురస్కరించుకుని టిఎస్‌డబ్ల్యూఆర్ఎస్‌జెసి బాయ్స్ కళాశాల మంచి ర్యాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయురాలు అందరికీ ప్రిన్సిపల్ శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ టీచింగ్ మరియు నాన్ టీచింగ్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# డోలు కళాకారులచే సంగీత జగద్గురు శ్రీ త్యాగరాజ స్వామి 17 ౯ ఆరాధన





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరులోని డా. ఎస్. పి. బి. ప్రభుత్వ సంగీత, నృత్య పాఠశాలలో సంగీత జగత్ గురు త్యాగరాజ స్వామి 179వ ఆరాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం డోలు అధ్యాపకులు జె. మల్లికార్జున నేతృత్వంలో, పాఠశాల ప్రిన్సిపాల్ సి. మునికుమార్ సారథ్యంలో జరిగింది. ఈ సందర్భంగా సుమారు 60 మంది డోలు కళాకారులు పాల్గొని తమ శక్తివంతమైన డోలు వాద్య ప్రదర్శనలతో కార్యక్రమానికి విశేష వైభవాన్ని చేకూర్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్రపతి చేత సంగీత నాటక అవార్డు గ్రహీత వి.సుబ్రహ్మణ్యం, ఏ–టాప్ కళాకారులు ఎన్. బాబు, ఆర్. వెంకటరాజ హాజరై కళాకారులను అభినందించారు. అలాగే పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు మరియు కార్యాలయ సిబ్బంది కూడా పాల్గొని కార్యక్ర



మానికి సహకారం అందించారు. సంగీత సంప్రదాయ పరిరక్షణకు దోహదపడేలా నిర్వహించిన ఈ ఆరాధన కార్యక్రమం అందరి ప్రశంసలను పొందారు.

# "కూటమి పాలనలో రైతు అధోగతి పాలు"- కాకాణి






**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు జిల్లా, ఇందుకూరుపేట మండలం, కొత్తూరు గ్రామం, తోటపల్లి గూడూరు మండలం, విలుకానిపల్లి గ్రామాలలో పర్యటించిన మాజీ మంత్రివర్యులు మరియు ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి. చంద్రబాబు ప్రభుత్వం రైతులను పట్టించుకోకపోవడంతో, రైతుల బాధలు, వర్ణాతీతం. యూరియా దొరకక, పంటలకు గిట్టుబాటు ధర లేక, రైతులు నానా అవస్థలు పడుతున్నా, కూటమి ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేకపోవడం దౌర్భాగ్యం. ఇందుకూరుపేట మండలం, కొత్తూరు గ్రామంలో ఇటీవల మృతి చెందిన గునపాటి ఆదిశేషారెడ్డి చిత్రపటానికి నివాళులర్పించి, ఆయన కుమారులు గునపాటి ప్రతాప్ రెడ్డి, గునపాటి రమేష్ రెడ్డి, గునపాటి సురేష్ రెడ్డిలను పరామర్శించిన కాకాణి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుండి పార్టీకి అన్ని విధాలా సేవలందించిన విలుకానిపల్లి గ్రామానికి చెందిన షబ్బీర్ అనారోగ్య పాలుకావడంతో పరామర్శించి, కుటుంబ సభ్యులను ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న కాకాణి. కూటమి పాలనలో రైతులు అన్ని విధాలా అవస్థల పాలవుతున్నారు. రైతులకు సకాలంలో యూరియా అందించలేక ప్రభుత్వం చేతులెత్తేయడంతో, రైతులు అష్ట కష్టాలు పడుతున్నారు.
– చంద్రబాబు ప్రభుత్వం ఎకరాకు మూడు కట్టలు యూరియా అని చెప్పి, రేషన్ విధించి మూడు కట్టలు కూడా అందించలేక పోతున్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు యూరియాను అక్రమంగా తరలించుకొని పోయి, బ్లాక్ మార్కెట్ లో అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. యూరియా కోసం ప్రశ్నించే రైతులపై పోలీసులు కేసులు పెట్టి, స్టేషన్ల చుట్టూ తిప్పుతున్నారు. రైతులను పట్టించుకోకుండా, రైతుల పేరిట ఇరిగేషన్ పనులలో దొంగ బిల్లులు చేసుకుంటూ దోచుకుంటున్నారు. ఇరిగేషన్ పనులలో జరుగుతున్న అవినీతిని గ్రామ, గ్రామాన రైతులను సమావేశపరిచి, వివరించబోతున్నాం.
దొంగ బిల్లులు చేసే ఇరిగేషన్ అధికారులపై చర్యలు తప్పవని గుర్తుంచుకోండి. కూటమి ప్రభు త్వం ఏర్పడినప్పటి నుండి ఇరిగేషన్ దొంగ బిల్లుల వ్యవహారం పై విచారణ జరిపి దోషులకు కఠినంగా శిక్షలు పడేలా చేస్తాం. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో రైతు లకు అన్ని విధాలా అండగా నిలుస్తుంది. కుటుంబ సభ్యుడైన షబ్బీర్ అనారోగ్య పాలు కావడం హృదయాన్ని కలచి వేసింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్ల అంకితభావంతో పనిచేసిన షబ్బీర్ లాంటి వ్యక్తులను ఎన్నటికీ మర్చిపోము. కష్టకాలంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వెంట నడిచిన ప్రతి కార్యకర్తను తిరిగి అధికారం లోకి వచ్చాక, మా భుజాలపై ఎత్తుకొని మోస్తాం.

# టీడీపీ నాయకుల కుటుంబాలను పరామర్శించిన వేమిరెడ్డి దంపతులు





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** కుటుంబంలో పెద్దదిక్కును కోల్పోవడం ఎంతో బాధాకరమన్నారు వేమిరెడ్డి దంపతులు. కోవూరు నియోజకవర్గ పరిధిలోఆప్తులను కోల్పోయిన తెలుగుదేశం నాయకుల ఇళ్లకు వెళ్లిన ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిలు తమ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. పితృ వియోగంతో విషాదంలో వున్న కొడవలూరు మండల టిడిపి సీనియర్ నాయకులు జివిఎన్ శేఖర్ రెడ్డి నివాసానికి వెళ్లి అతని తండ్రి గూడూరు సుబ్బారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. టిడిపి నేత శేఖర్ రెడ్డికుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం ఇందుకూరుపేట మండల టిడిపి నాయకులు గునపాటి రమేష్ రెడ్డి నివాసానికి వెళ్లి అతని తండ్రి ఆదిశేషారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. గునపాటి రమేష్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. కోవూరు పట్టణానికి చెందిన రాష్ట బొందిలి కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ కిషోర్ సింగ్ నివాసానికి వెళ్లి అతని తండ్రి సత్యనారాయణ సింగ్ మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు.
దివంగత సత్యనారా యణ సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. తండ్రి మరణంతో విషాదంలో వున్న కిషోర్ సింగ్ కుటుంబ సభ్యులను ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిలు పరామర్శించారు. కుటుంబంలో పెద్దదిక్కును కోల్పోవడం ఎంతో బాధాకరమని ఇటువంటి కష్ట సమయంలో ఆప్తులను కోల్పోయిన కుటుంబాలకు అండగా ఉంటామన్నారు.

# మహాజన టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు









**నెల్లూరు, (రాజధాని వార్తలు):** మహిళలకు స్ఫూర్తి ప్రదాత సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని మహాజన టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కలువాయి మెయిన్ నందు సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమాన్ని ఘనంగానిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన ADPS రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నిజమాల ప్రసాద్, మహాజన టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మస్తాన్ మాదిగ చేమూరు, ప్రధాన కార్యదర్శి దూడల పెంచలయ్య మాట్లాడుతూ సమాజంలో అసమానతలు మీద సాంఘిక దురాచారాలు మీద మహిళలు హక్కుల కోసం బాల్యం నుండి మరణించే వరకు దళిత బహుజన అణగారిన వర్గాల ఉన్నతకై పరితపించిన వ్యక్తి కుల మతాలకు అతీతంగా విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యమైన నమ్మిన వ్యక్తి. స్త్రీల విద్య కోసం మొట్టమొదట పాఠశాలలను ఏర్పాటు చేసిన తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అట్టడుగు వర్గాల్లో జ్ఞానాన్ని నింపడం కోసం సర్వస్వం త్యాగం చేసిన మహెూన్నతమైన వ్యక్తి సావిత్రిబాయి పూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో మహాజన టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర మహిళా కార్యదర్శి కాకుమాని జ్యోతి, జిల్లా ప్రధాన కార్యదర్శి పందల భాస్కర్ సావిత్రి భాయ్‌ని ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్ర నాయకులు మహిళా టీచర్ రమణమ్మ, బాలమ్మ, లక్ష్మి, గీత, కలువాయి రత్నమ్మ తదితర మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటంను మహాజన టీచర్స్ అసోసియేషన్ నాయకులు పాఠశాల ప్రధానోపాధ్యాయులుకి బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల CRMT తుమ్మల నాగేశ్వరరావు, MTA నాయకులు, ఉపాధ్యాయులు విద్యార్థులు, తదితరులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

# చాంపియన్ ఫార్మర్స్‌కు సేంద్రీయ ఎరువులు పంపిణి చేసిన ఎమ్మెల్యే ప్రశాంతమ్మ




**నెల్లూరు, (రాజధాని వార్తలు):** బుచ్చిరెడ్డి పాళెం మండల వ్యాప్తంగా సేంద్రియ వ్యవసాయం చేసేందుకు ఎంపిక చేసిన 80 మంది రైతులకు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సేంద్రీయ ఎరువులను పంపిణి చేశారు. బుచ్చిరెడ్డి పాళెం మండలం కాగులపాడు గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఆర్గానిక్ వ్యవసాయం చేసేందుకు ముందుకు వచ్చిన రైతులను ఈ సందర్భంగా అభినందించారు. రసాయన ఎరువుల వినియోగం కారణంగా భూములు నిస్సారమైపోతున్నాయన్నారు. సేంద్రియ వ్యవసాయంపై ఆసక్తి వున్న రైతులకు కూటమి ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందించడానికి సిద్ధంగా ఉందన్నారు. సేంద్రియ వ్యవసాయం చేసే రైతులకు అండగా ఉంటానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి హామీ ఇచ్చారు. చాంపియన్ ఫార్మర్స్‌కు సోలార్ లైట్ ట్రాప్స్, బయో ఫెర్టిలైజర్స్ మరియు సహజ పద్ధతిలో తెగుళ్లను నివారించే వేప చెక్క తదితర ఇన్ పుట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారిణి అనిత మరియు స్థానిక టిడిపి రైతు నాయకులు పాల్గొన్నారు.

# RAJADHANI CLASSIFIEDS Ad. Call
## 9440662699, rajadhanivartalu.com

### EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

### HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యంఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

### MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్: 1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

### REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

### NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ వి.రమేష్, మంగళగిరి 0863-999999

### RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

### COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎఫ్లానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699

# పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీని వేగవంతం చేయాలి : జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి



**విజయనగరం, (రాజధాని వార్తలు):** జిల్లాలో పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీని ట్రూ స్పిరిట్‌తో నిర్ణయించిన లక్ష్యాల ప్రకారం ప్రతిరోజూ పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ రాంసుందర్ రెడ్డి టెలి కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశించారు. ఏ రోజుకు ఆ రోజు నిర్ణయించిన లక్ష్యాన్ని తప్పనిసరిగా చేరుకోవాలని, గ్రామ సభల ద్వారా పంపిణీ నిర్వహించి ప్రజాప్రతినిధులను పూర్తి స్థాయిలో భాగస్వాములను చేయాలని సూచించారు. రోజుకు 40 వేల పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ చేయాలని, నిన్న మరియు ఈ రోజు కలిపి 80 వేల పంపిణీ పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పట్టాదార్ పాస్ పుస్తకాలలో ఉన్న లోపాలను సరిదిద్దేందుకు అవకాశం ఉన్నందున, లోపాలను సరిదిద్దే ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి రోజు నిర్దేశించిన లక్ష్యం తప్పనిసరిగా చేరుకోవాలని అధికారులను హెచ్చరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎస్. సేధు మాధవన్ మాట్లాడుతూ, రైతుల కేవైసీ పెండింగ్ లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రతి రోజు లక్ష్యాన్ని సాధించేందుకు క్షేత్రస్థాయిలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ టెలి కాన్ఫరెన్స్‌లో మూడు డివిజన్ల ఆర్డీఓలు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

# ప్రాంక్ కాల్ వివాదం – ఇంటర్ విద్యార్థిపై దాడి

**విశాఖ, మధురవాడ, (రాజధాని వార్తలు):** కేవలం ప్రాంక్ కాల్స్ విషయంలో తలెత్తిన వివాదం ఇద్దరు విద్యార్థి వర్గాల మధ్య ఘర్షణకు దారి తీసింది. మధురవాడ ఉడా రోడ్డులోని ఆకాష్ జూనియర్ కళాశాల విద్యార్థులు, పీఎంపాలెం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థుల మధ్య గొడవ జరిగింది. ఈ దాడిలో చంద్రంపాలెంకు చెందిన ఆకాష్ కళాశాల విద్యార్థి, ఇంటర్ సెకండియర్ చదువుతున్న పోతిన తరుణ్ తీవ్రంగా గాయపడ్డారు. ముఖ్యంగా కంటికి గాయం కావడంతో బాధితుడిని చికిత్స నిమిత్తం నగరంలోని ఒక ప్రైవేట్ కంటి ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పీఎంపాలెం పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఈ ఘటనపై సీఐ జి.బాలకృష్ణ ఎస్.ఐ. సంతోష్ స్పందిస్తూ విద్యార్థులకు కఠిన హెచ్చరికలు జారీ చేశారు. విద్యాభ్యాసం చేయాల్సిన వయసులో ఇలాంటి అల్లరి పనులకు పాల్పడి భవిష్యత్తును పాడు చేసుకోవద్దని హితవు పలికారు. క్రమశిక్షణ తప్పితే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




# ఆర్.కృష్ణయ్య జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఇంచార్జ్‌గా ఏఎంసీ చైర్మన్ కోడి విజయభాస్కర్ ఏకగ్రీవంగా ఎన్నిక

## - జిల్లా గౌరవ అధ్యక్షులు తుంగ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రి బాయ్ పూలే జయంతి వేడుకలు - జనగణంలో కులగణన పారదర్శకంగా నిర్వహించాలని కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి



**పాలకొల్లు, (రాజధాని వార్తలు):** చట్ట సభలలో బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు 50 శాతం అమలు చేయాలని ఆర్ కృష్ణయ్య జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ముద్దాడ గణేష్ భవాని యాదవ్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆర్ కృష్ణయ్య జాతీయ బీసీ సంక్షేమ సంఘం సమావేశం స్థానిక మార్కెట్ యార్డు ఆవరణంలో రాష్ట్ర అద్యక్షులు ముద్దాడ గణేష్ భవాని యాదవ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా గణేష్ భవాని మాట్లాడుతూ మన రాష్ట్రంలో 139 బీసీ కులాలుగా ఉంటూ కూల వృత్తులు, చేతి వృత్తులు, సంచార జీవితాలు గడుపుతున్న దారిద్ర రేఖకు దిగువున ఉన్న బీసీ కులాలకు చట్ట సభలో 50 % రాజకీయ రిజర్వేషన్లు అమలు చేయాలని అని జన గణనలో కుల గణన పారదర్శకంగా చెయ్యాలని కూటమి ప్రభుత్వంకి ఆర్ కృష్ణయ్య జాతీయ బీసీ సంక్షేమ సంఘం తరుపున కోరుతున్నామని గణేష్ భవాని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్‌గా కోడి విజయ భాస్కర్‌ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. విజయభాస్కర్ మాట్లాడుతూ బీసీ రక్షణ చట్టం ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వము ముసాయిదా బిల్లు ఈనెల 8వ తేదీన క్యాబినెట్‌లో చర్చ జరుగుతుందని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు, ఉపముఖ్య మంత్రి పవన్ కల్యాణ్ మరియు కూటమి ప్రభుత్వంకి ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గ అధ్యక్షులు పొన్నమండ ముత్యాలరావు మాట్లాడుతూ జన గణనలో కుల గణన పారదర్శకంగా చెయ్యాలని, స్థానిక సంస్థలలో రిజర్వేషన్ల పెంచి చట్ట భద్రత కల్పించిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం విజ్ఞప్తి చేస్తున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక విభాగ జిల్లా అధ్యక్షులు శిడగం రవి, శేఖర్, పెద్దగోపురం చైర్మన్ మీసాల రామచంద్రరావు (రాము), పట్టణ మహిళ అధ్యక్షురాలు నాగులకొండ మంగదేవి, నియోజకవర్గ మహిళ ప్రధాన కార్యదర్శి పాలవలస నాగ విజయ లక్ష్మి, ఇస్సాకు నాగలక్ష్మి, వింజరపు శంకరం, డివిజన్ అద్యక్షులు బురాబత్తుల రాంబాబు, తమ్మిరి వెంకటేశ్వరావు మరియు వివిధ కుల సంఘాల నాయకులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 17 మద్యం సీసాలతో ఒకని అరెస్ట్

**గజపతినగరం, (రాజధాని వార్తలు):** స్థానిక ఎక్సైజ్ సి.ఐ జె.జనార్ధన్ రావు ఆధ్వర్యంలో శనివారం మండలంలోని వివిధ గ్రామాలలో ఎక్సైజ్ అధికారులు విస్తృతంగా దాడులు చేపట్టారు. ఈ దాడుల్లో వేమలి గ్రామానికి చెందిన కే. పైడిరాజు అనే వ్యక్తి పట్టుబడగా, ఆ వ్యక్తిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు సీ.ఐ జనార్ధన్ రావు విలేకరులకు తెలిపారు. ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహించిన, బెల్ట్ షాప్ నిర్వహణకై వేలం పాటలు నిర్వహించిన కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఈ దాడుల్లో ఎస్.ఐ పి.నరేంద్ర కుమార్, హెచ్.సిలు ఎం.డి. జే.భాషా, లోకాభిరామ్‌లు పాల్గొన్నారు.



Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan